




అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
శుక్రవారం 12 మే 2023





నేడు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం

ముఖ్య అతిథిగా హాజరు కానున్న ప్రముఖ సినీ తార పూజాహెగ్డే

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ అశోక హెూటల్ ఎదురుగా, పాత పొద్దుటూరి కాంప్లెక్స్ ,మెయిన్ రోడ్ లో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ శుక్రవారం ప్రారంభమవుతోంది. ఈ షోరూం అన్ని హంగులతో ముస్తాబైంది. షోరూంను ప్రముఖ సినీ తార పూజా హెగ్డే ప్రారంభించనున్నారు. షోరూం లో సరికొత్త వెరైటీలు అందుబాటులో ఉంచుతు న్నట్లు షోరూం నిర్వాహకులు తెలిపారు.అలాగే బంగారు ఆభరణాలను అతి తక్కువ ధరలకే అందించడానికి, అతి పెద్ద జ్యులరీ సెక్షన్ ను వరంగల్ ట్రై సిటీ ప్రజలకు అందుబాటు లోకి తేనుంది. ఈ సౌత్ ఇండియా షాపింగ్ షోరూంలో డిజైనర్ సారీస్, సిల్క్ సారీస్, గార్గ్స్, చుడిదార్, డ్రెస్ మెటీరియల్, మెన్స్ వేర్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లో సరసమైన ధరలకే దుస్తులు, జ్యువలరీ 4లక్షల వెరైటీలు, కేవలం 150 రూ నుండి అందుబాటులో ఉన్నాయని షోరూం నిర్వాహ కులు చెప్పారు. హనుమకొండ కాజీపేట, వరంగల్ నగరాలకు చెందిన ప్రజలందరూ షోరూం లో షాపింగ్ చేయాలని, తక్కువ ధరలకే నాణ్యమైన నాణ్యతతో కూడిన వస్త్రాలను, జూలరీని..షాపింగ్ మాల్ లో ఉంచడం జరిగిందని, వారు తెలిపారు.

25వ రోజు చేరిన వీవోఏల సమ్మె

నవతెలంగాణ-నెల్లికుదురు


వీవోఎలల నిరవధిక సమ్మె గురువారం నాటికి 25వ రోజుకు చేరాయి. సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు హనుమంతు డిమాండ్ చేశారు మండల కేంద్రంలోని వీవో ఏలు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీవోఏల గ్రామ స్థాయిలో గ్రామాల అభివద్ధి కోసం మహిళల అభివద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రతి గడపగడపకు చేరవేసి ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగేందుకు కషి చేస్తున్నామని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి పథకాన్ని విజయవంతం చేసేందుకు మా వీవో ఏలు ఏకతాటిపైకి వచ్చి గ్రామాలలో మహిళా సంఘాలను చేరవేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గ్రామాల అభివద్ధి కోసం కషి చేసిన వ్యక్తులమని అన్నారు.

ప్రభుత్వానికి అందుబాటులో ఉండి కార్యక్రమాలను చేస్తున్నప్పటికీ మేము సమ్మె 25 రోజుల నుంచి చేస్తున్నప్పటికీ మా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మమ్మల్ని ఎందుకు ఇబ్బందులు పాలు చేస్తుందని ఆవేదనవ్యక్తంచెందారు.ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి మా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివోఏలు రాధిక, ఇందింర, శ్వేత, స్వప్న, పెరుమాళ్ళ మంజుల, టి.మంజుల, కవిత, సరిత, హైమావతి, శ్రీను, రాము, అశోక్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

పేద వృద్ధులకు కంటి వెలుగు ఓ వరం

కార్పొరేటర్ గుగులోతు దివ్యరాణిరాజునాయక్

నవతెలంగాణ-హసన్‌పర్తి



సీఎం కేసీఆర్ అంధ రహిత తెలంగాణ కోసం చేపట్టిన కంటివెలుగు పథకం నిరుపేద వృద్ధులకు ఓ వరమని 65వ డివిజన్ కార్పోరేటర్ గుగులోతు దివ్య రాణిరాజునాయక్ అన్నారు. గ్రేటర్ 65వ డివి జన్ పరిధి దేవన్నపేట ప్రభుత్వ పాఠశాలలో కంటి వెలుగు శిభిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్క రు సద్వినియోగం చేసుకొని కంటి సమస్యలను నివారించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఉదయ్‌కుమార్, హ న్మకొండ జిల్లా ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలెపల్లిరాజు, మాజీ సర్పంచ్ చుంచు రవీందర్, మహిళా అధ్యక్షురాలు సందెలకోమల, కారోబార్ సంపత్, సదానం దం, విజేందర్, సంపత్, సుందర్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

2 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శుక్రవారం 12 మే 2023





వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-లింగాలఘనపురం

గత 20 సంవత్సరాలుగా మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పియ్యడం రికవరీ చేయడంలో వీఓఏల పాత్ర కీలకమని వారిని సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం అధ్యక్షు రాలు సుజాత డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఐకెపి వి ఓ ఏల మెరుపు సమ్మె ప్రారంభిం చారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విఓఏలను కనీస వేతనం26వేల రూపాయలు,ఆరోగ్య బీమా సౌకర్యం పది లక్షల రూపాయల కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపిడిఓ మల్లికార్జున్ కు డిప్యూటీ తహశీల్దార్ ఫణి కుమార్, వివిధ డిమాండ్ తోకూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సమ్మెలో ఆ సంఘం సభ్యులు సునీత, తహరభేగం,సరిత, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సిట్టింగుల్లో నాలుగు నియోజకవర్గాల్లో మార్పు..?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చే అవకాశాలున్నట్లు బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో చర్చ సాగుతుంది. వరంగల్ పార్లమెంటు ని యోజకవర్గం పరిధిలో స్టేషన్‌ఘన్‌పూర్, భువనగిరి నియో జకవర్గం పరిధి జనగామ, మహబూబాబాద్ నియోజకవర్గం పరిధిలో మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో మా ర్పులు జరిగే పరిస్థితి వుందని ప్రచారం జరుగుతుంది. సిఎం కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్‌లకే మళ్లీ పార్టీ టికెట్ లు ఇవ్వనున్నట్లు ప్రకటించాక తాజాగా జరిగిన రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమావేశంలో సిట్టింగ్‌లకు సీఎం గట్టి వార్నింగ్ ఇచ్చారు. దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడుతున్నారని, చిట్టా తన వద్ద వుందని, సరిచేసుకోక పోతే తోక కత్తిరిస్తానని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో సిట్టింగుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్‌కు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యేలను వచ్చే ఎన్నికల్లో మార్చే అవకాశముందన్న చర్చ పార్టీ శ్రేణుల్లో జరుగుతుంది. ఇటీవల సీఎం కేసీఆర్ రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమావే శంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఇచ్చిన హెచ్చరికలతో వారిలో ఆందోళన వ్యక్తమవుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 4 నియోజకవర్గా ల్లో ప్రధానంగా సిట్టింగ్‌ల మార్పుపై చర్చ జరుగుతుంది. స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పుపై పార్టీ శ్రేణుల్లో బహిరంగంగానే చర్చ కొనసాగుతుంది. ప్రత్యామ్నాయ నేతలు సైతం ఈ నియోజకవర్గాల్లో తమ ప్రయత్నాలను ముమ్మరం చేయడం గమనార్హం.

సిట్టింగుల్లో ఆందోళన

వచ్చే శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ టికెట్ సాధించే విషయంలో పలు నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలకు ప్రత్యామ్నాయ నేతలు వేస్తున్న ఎత్తులు, పైఎత్తులు షాక్‌కు గురిచేస్తున్నాయి. సీనియర్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ ఇటీవల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సత్యవతి రాథోడ్‌ను లక్ష్యంగా చేసుకొని చేసిన వ్యాఖ్యలు తెర వెనుక పరిణామాలకు అద్దం పడుతున్నాయి. ఇదే క్రమంలో సీఎం పోటీ చేసే అవకాశమిస్తే డోర్నకల్ నుండే పోటీ చేస్తానని మంత్రి సత్యవతి రాథోడ్ సైతం ఆత్మీయులతో జరిగిన సమా వేశంలో వ్యాఖ్యానించడం గమనార్హం. ఇదిలా వుంటే మహ బూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌పై ఆరోపణలు న్నాయి. ఎమ్మెల్యే వ్యవహారశైలిపై వస్తున్న విమర్శల నేపథ్యం లో పార్టీ అధిష్టానం సైతం ఆయనపై సీరియస్‌గా వున్నట్లు తెలుస్తుంది. ఇదే క్రమంలో మహబూబాబాద్ అసెంబ్లీ టికెట్‌ను ఎంపి మాలోత్ కవిత ఆశిస్తున్నారు. ఎమ్మెల్యే, ఎంపీల మధ్య తీవ్ర విభేధాలున్నాయి. బిఆర్ఎస్ జిల్లా అధ్య క్షురాలిగా వున్న ఎంపి కవిత తన సీటుకే ఎసరుపెడు తుందని భావించిన ఎమ్మెల్యే, ఎంపిని లక్ష్యంగా చేసుకొని పలుమార్లు వ్యాఖ్యలు చేయడం, ఒక సమావేశంలో సైతం ఎంపి చేతిలో నుండి మైక్ లాక్కొని మాట్లాడిన సందర్భ ముంది. వచ్చే శాసనసభ ఎన్నికల్లో మహబూబాబాద్ నుండే పోటీ చేయాలని ఎంపి కవిత గట్టి ప్రయత్నం చేస్తుంది. జనగామ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి నియోజకవర్గంలో సీనియర్ నేతలు వ్యతిరేకవర్గంగా ఏర్పడ్డారు. సొంత కుటుంబసభ్యులు సైతం 'ముత్తిరెడ్డి'పై ఆరోపణలు చేయడంతో ఆయన పరిస్థితి గం దరగోళంగా మారింది. ఇదిలావుంటే జనగామ నియోజక వర్గం నుండి వచ్చే ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పోటీ చేయడానికి ఆసక్తితో వు న్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ ఆర్‌కు సన్నిహితుడైన 'పోచంపల్లి' ఇప్పటికే నియోజక వర్గంలో 'ముత్తిరెడ్డి' వ్యతిరేకులను చేరతీసి తన కార్యక్ర మాలను ముమ్మరం చేశారు. ఇదిలావుంటే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వివాదాస్పదుడిగా మారాడు. ఈ నియోజక వర్గంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పార్టీ టికెట్‌నాశిస్తున్నారు. వరుస వివాదాలతో 'తాటికొండ'పై ప్రజల్లో వ్యతిరేకత వున్న పార్టీ నాయకత్వం మాత్రం ఆయన్ను విధేయత కలిగిన నాయకుడిగా పరిగణిస్తూ వస్తుంది. తాజాగా సీఎం కేసీఆర్ పార్టీ సమావేశంలో దళితబంధులో ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని, ఇప్పటికేనా పద్ధతి మార్చుకోవాలని లేదంటే తోకలు కత్తిరిస్తానని వ్యాఖ్యానించడం చర్చనీయాం శంగా మారింది. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో దళిత బంధు పథకంలో అవినీతి జరుగుతుందన్న ఆరోపణలు న్నాయి. ఈ క్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్‌లో అభ్యర్థిని మార్చే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఏదేమైనా ఈ నాలుగు నియోజకవర్గాలతోపాటు మరో రెండు నియోజకవర్గాల్లో ఇదే చర్చ జరుగుతున్నా ప్రత్యా మ్నాయ నేతలు బలంగా లేకపోవడంతో మార్చే పరిస్థితి వుండకపోవచ్చని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.



నిలువ, మార్కెటింగ్‌లకు గోడౌన్ ఉపయోగపడుతుంది

- తెలంగాణ నాబార్డ్ జనరల్ మేనేజర్ ఉషారాణి

నవతెలంగాణ-గోవిందరావుపేట

గిరిజన మామిడి రైతులు మామిడికాయలు నిలువ చేసుకొనుటకు, మార్కెటింగ్ సౌకర్యానికి గిడ్డంగి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ రాష్ట్ర నాబార్డ్ జనరల్ మేనేజర్ ఉషారాణి అన్నారు. గురువారం మండలంలోని ఫ్రూట్‌ఫారం గ్రామంలో మన సమాఖ్య స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అభివద్ధి చెందుతున్న మామిడి తోటలను సందర్శించి రూ.24 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన గిడ్డంగిని ప్రారంభించి ఉషారాణి మాట్లాడారు. వన సమా ఖ్య, నాబార్డు నిధుల ద్వారా అభివృద్ధి చెందుతున్న మా తోటలను చూసి సంతో షించామని అన్నారు. క్రాపు దిగుబడి కాయ సైజు అద్భుతంగా ఉన్నాయని మామిడికాయలను నిలువ చేసుకునేందుకు మార్కెటింగ్ చేసుకునేందుకు నాబార్డు నిధులతో నేడు ప్రారంభించిన గోడౌన్ ఉపయోగపడుతుందని అన్నారు. నిలువ నాణ్యత పెంపుదల దిశగా పచ్చళ్ళు తయారు చేసుకొని మార్కె టింగ్ చేసుకునేందుకు మహిళలకు శిక్షణ ఇచ్చి ఆర్థిక సహకారం అందించ నున్నట్లు తెలిపారు. భూమిలోని నిరుపేదలు, ఒంటరి మహిళలకు జీవనోపాధి, ఆర్థిక అభివద్ధికై మేకలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ వరంగల్ ములుగు డిడిఏంలు చంద్రశేఖర్, రవి, సర్పంచ్ వీసం సమ్మయ్య, మామిడి తోటల సంస్థ సీఈవో శ్రీనివాసులు అధ్యక్షులు తాటి హను మంతరావు, కోఆర్డినేటర్ రమేష్ ఫీల్డ్ స్టాప్ గణేష్ లతోపాటు పాల్గొన్నారు.



పిడుగుపాటుకు కౌలు రైతు మృతి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని అకినేపల్లి మల్లారంలో గురువారం మధ్యాహ్నం వీచిన ఈదురు గాలులు కొద్దిపాటి వర్షానికితోడు పిడుగులు వేయడంతో గ్రామానికి చెందిన గగ్గూరి చిన్ని(52) అక్కడికక్కడే మతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిన్ని గ్రామ శివారులోని తన కౌలు పొలంలో పనులు చేసుకుంటుండగా మధ్యాహ్నం అకాలంగా వీచిన ఈదురు గాలులు వర్షానికి పిడుగుల పడడంతో సమీపంలోని పొలంలో ఉన్న చిన్ని పిడు గుపాటుకు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. గమనించిన తోటి రైతులు చిన్ని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మతదేహాన్ని ఇంటికి తరలించినట్లు తెలిపారు. మతుడు చిన్నికి బార్య నాగరత్నం, ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నాడు. కౌలు రైతు మతితో కుటుంబంలో విషాదచాయలు అలు ముకున్నాయి. చిన్ని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



ములుగు జిల్లా పోలీస్‌లకు ఆంత్రిక్ సురక్ష సేవా పథకం

నవతెలంగాణ - ములుగు

కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రకటించబడే ఆంత్రిక్ సురక్ష సేవ పథకం ని మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలలో ఉత్తమ సేవలు అందించినందుకు ప్రతి రెండు సంవత్సరాలకు గాను ఈ యొక్క అవార్డ్స్ ను కేంద్ర ప్రభుత్వం ప్రధానం చేస్తారు. అందులో భాగంగా 2019 వ సంవత్సరానికి ప్రస్తుత డిఎస్పి ములుగు ఎన్ రవీందర్ కి, సిఐ వెంకటాపురం శివ ప్రసాద్ కి , సిసిఎస్ సిఐ రవీందర్ కి అవార్డ్స్ లభించాయి. మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ములుగు జిల్లాలో ధైర్య సాహ సాలతో చాకిచెక్కయంగా విధులు నిర్వహించి గిరిజన అటవీ ప్రాంతాలలోని ప్రజలను అసాంఘిక శక్తుల నుండి కాపాడి శాంతిభద్రతలు నెలకొల్పి ఆంత్రిక్ సురక్ష సేవా పథకానికి ఎన్నికైన డిఎస్పి, ములుగు సిసిఎస్ సిఐ, వెంకటాపురం సిఐ లను ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్ గురువారం అభినందించారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లు పరిష్కరించాలి : యూటీఎఫ్

నవతెలంగాణ -హనుమకొండ



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి , పెండెం రాజు , తాటికాయల కుమార్, బద్దం వెంకట్రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం గత 14 రోజులుగా ఏకశిలా పార్కు వద్ద సమ్మెలో పాల్గొంటూ నిరసన దీక్షలు చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరసన శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రభుత్వం వెంటనే వారి సర్వీసులను రెగ్యులర్ చెయ్యాలని, మహిళా కార్యదర్శిలకు ఆరు నెలల మేటర్నిటీ లీవ్ మంజూరు చేయాలని ,2019 నుంచి వారిని రెగ్యులర్ చేసి సర్వీసులో కలపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే వారిని చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్ పరిష్కరిస్తూ ఉత్త ర్వులు ఇవ్వాలని అన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలులో కార్యద ర్శులు ఎప్పుడు ముందు ఉంటారని, ప్రభుత్వం సహదయంతో ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు, వరంగల్ జిల్లా కోశాధికారి సి సుజన్ ప్రసాద్ రావు, జిల్లా కార్యదర్శులు వెంకటేశ్వరరావు, ఎంఎ రావూఫ్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహం సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు

నవతెలంగాణ-భూపాలపల్లి



ఎస్సీ బాలికల వసతి గృహంలో నెలకొన్న సమస్య లను పరిష్కరించాలని ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేశారు. గురువారం వసతి గృహం సందర్శించి విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ... జిల్లా కేంద్రంలో గల వసతి గహం లో విద్యార్థులు ప్లాస్టిక్ బియ్యం తినలేక అనారోగ్య పలు అవ తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భోజనం రుచికరంగా ఉండటం లేదన్నారు అద్దే భవనాల్లో ఇరుకు గదుల్లో విద్యార్థులు కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందీ పడుతున్నారన్నారు. అద్దె భవనం కూడా బాగలేకపోవడం అనేక సమస్యలు ఉన్నాయని, వెంటనే నూతన భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ,వసతి గహం కమిటీ సభ్యులు మల్లీశ్వరి, మానస,సంతోషి,రమ్య ,భవాని, అఖిల, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొను గోలు చేయాల ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు.ములుగు మండ లం లోని శ్రీనగర్ గ్రామంలో సహ కార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. తరుగు తేమ పేరుతో రైతుల దగ్గర మిల్లర్లు కట్ చేస్తే ఊరుకునేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి,వైస్ చైర్మన్ మర్రి రాజు,సహకార సంఘం డైరెక్టర్ లు రాజీ రెడ్డి,కిషన్,భగ్యమ్మ,రమేష్, అర్శమ్ రఘు,మాజీ సర్పంచ్ ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ రవి,ల్యాడ శ్యామ్ రావు,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో మున్సిపల్ అధికారులు విఫలం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో ప్రజలను పట్టిపీడిస్తున్న ప్రజా సమస్యలను పరిష్క రించడంలో మున్సిపల్ అధికారులు, పాలక వర్గం విఫలమైందని సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాల యంలో పట్టణ శాఖ కార్యదర్శుల రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి. పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా మోకు కనక రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేసి నేటికీ నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా, రోడ్డు డివైడర్స్ పనులు సంవత్సరాలు గడుస్తున్నా పూర్తికాని దుస్థితి ఉందన్నారు. జనగామ పట్టణంలో కుక్కల బెడద నివారించాలని అన్నారు. హైదరాబాద్ రోడ్డు నుండి కలెక్టరేట్ ఆఫీస్ వరకు 9 కోట్ల రూపాయలతో డ్రైనేజ్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించట్లేదని, పగుళ్ళ వడుతున్నాయని అన్నారు. జనగామ మున్సిపల్ పాలకవర్గం పదవి కాలం ముగుస్తున్న సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. పట్టణంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల్ని వెంటనే పరిష్కారించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరిం చారు. రెండవ పూట క్లాసులో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు జాతీ య అంతర్జాతీయ పరిస్థితులపై బోధించారు. జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి, మారేడు వినోద్, దామెర, అబ్రహం లింకన్, కొమ్మగాని రాజు వల్లబోస్, కళ్యాణ్ కంట్రీస్ మల్లేష్ ఎండి గౌసియా, కొన్ని శాంత, ఎర్ర రజిత తదితరులు పాల్గొన్నారు



హైకోర్టు ఆదేశాలు అమలు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-జనగామ

నిరుపేదలకు హిందూ ఇవ్వాలని ఇచ్చిన హైకోర్టు ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. గురు వారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ అధ్యక్షతన నిర్వహించగా కనకారెడ్డి పాల్గొని మాట్లా డారు. నాలుగు నెలలుగా జనగామ జిల్లా నర్మెట మండలం వెల్దండ గ్రామానికి చెందిన అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ ఆందోళన చేస్తున్న వెల్దండ గ్రామ ఇల్లు లేని గౌరవ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారని, తాసిల్దార్ చొరవ చూపి వారికి న్యాయం చేయాలని కోరారు. గ్రామంలో నిర్మించిన 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అర్హులైన పేదల కాకుండా సొంత ఇంటి స్థలాలు వ్యవసాయ భూములు కలిగిన వారికి ఇచ్చారన్నారు. ఈ విషయంలో నిరుపేదలు హైకోర్టును ఆశ్రయించగా జీవో 10 ,12 ను అమలు చేస్తూ వారికి న్యాయం చేయాలని ఆర్డర్ ఇచ్చినా తాసిల్దార్ ఎమ్మెల్యేకు తొత్తుగా మారి అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఎదలకు ఇండ్లు ఇచ్చి న్యాయం చేయకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అర్హులైన లబ్ధిదారులు కొమురయ్య, రాధిక, సావిత్రి, చంద్రకళ, అనిత, ఎల్లమ్మ కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గిరక తాడు ఎక్కి నీరా కల్లు తీసిన మంత్రి ఎర్రబెల్లి

- నీరా సేవిస్తే ఆరోగ్యానికి మంచిదన్న మంత్రి

నవతెలంగాణ-పాలకుర్తి



ఏదైనా పథకాన్ని ప్రారంభించడమే కాదు ఆ పథకం అమలు తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పర్యవేక్షిస్తూ తెలుసుకోవడం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు అలవాటు. ఆయా పథకాల లోటుపాట్లను కూడా అంచనా వేస్తూ సమర్థవంతంగా ఆయా పథకాలను ప్రజలకు అందే లా చేయడం ఆయన నైజం. అలా మూడేళ్ల కింద తన సొంత ఖర్చులతో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక గిరకతాటి చెట్లను మంత్రి ఎర్రబెల్లి గీతా కార్మి కులకు పంపిణీ చేశారు. అప్పుడప్పుడు ఆయా పర్యటనల్లో ఆ గిరిక తాళ్ల ఎలా ఉన్నాయి? ఏపుగా పెరిగాయా?! కల్లు (నీరా) వస్తుందా? అంటూ ఆరా తీస్తూ ఉంటారు. గురువారం పాలకుర్తి నియోజ కవర్గంలో పలు పరామర్శలు చేస్తూ, వివాహ వేడు కలకు హాజరవుతూ మంత్రి పర్యటించారు ఈ సం దర్భంగా పాలకుర్తి మండలం మల్లంపల్లిలో 3 సంవ త్సరాల క్రితం తాను పంపిణీ చేసిన గిరక తాడు కి నేడు కల్లు పారుతున్న విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆ గిరక తాటి చెట్టు ఎక్కి కల్లు తీసి, ఆ కల్లును సేవించారు. కల్లు కు అందునా గిరిక తాటి కల్లు కు ఔషధ గుణాలు ఉన్నాయని, సేవిస్తే ఆరోగ్యానికి చాలా మంచిదని అన్నారు. అంతేకాదు గిరక తాటి చెట్ల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని అన్నా రు. మూడేళ్ల క్రితమే తాను స్వయంగా గిరకతాటి చెట్లను పాలకుర్తి నియోజకవర్గంలో పంపిణీ చేశానని తెలిపారు. ప్రస్తుతం అవి కల్లుని ఇస్తున్నాయని ఆ కల్లును సేవిస్తే ఆరోగ్యంగా ఉంటారని ఆ కల్లుకు మంచి డిమాండ్ ఉందని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మావోయిస్టులకు డబ్బులు తరలిస్తూ నలుగురు అరెస్ట్

- ఎస్పీ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



మావోయిస్టులకు డబ్బులు, సామాగ్రిని తరలిస్తున్న నలుగురిని భూపాలపల్లి జిల్లా కాటారం పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 78లక్షల 57000 వేల రూపాయలను స్వాధీ నం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్పీ సురేందర్ రెడ్డి జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. ఈనెల 10న సాయంత్రం 5గంటలకు కాటారం పోలీసులు మహాదేవపూర్ రోడ్డులోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ దగ్గర వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీలు నిర్వహిస్తుం డగా స్కార్పియో వాహనం అనుమానాస్పదంగా 78 లక్షల 57000 వేల రూపాయలతో వస్తు సామగ్రి కనిపించడంతో తనిఖీ చేశారు. హెచ్బాబ్, మందులు, సిరప్ సీసాలు, క్యాసియో వాచీలు, న్యూట్రిషన్ పౌడర్, జెలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, కార్డెక్స్ వైర్, వైట్ టవల్స్ కనిపిం చడంతో నలుగురిని అదుపులోకి విచారించడంతో మావోయిస్టులకు డబ్బులు, సామాగ్రిని చేరవే సేందుకు వెళ్తున్న విషయాన్ని నిందితులు నిర్ధారిం చినట్లు ఎస్పీ తెలిపారు. అరెస్టయిన వారిలో ఏ1 అబ్దుల్ అజీజ్, ఏ2. మొహమ్మద్ అబ్దుల్ రజాక్, ఏ3 జనగామ రాఘవ్, ఏ4. కౌసర్ అలీ ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన అజీజ్ కొన్ని సంవత్సరాలుగా చత్తీస్‌ఘడ్‌లో బీడీ లీఫ్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. అజీజ్ సోదరుడు మొహమ్మద్ అబ్దుల్ రజాక్ కుడా ఆయనతో పాటు ఉంటున్నాడు. బీజాపూర్ భూపాల పట్టణం తాలూకాకు చెందిన జనగామ రాఘవ్ అజీజ్‌కు గుమాస్తాగా పనిచేస్తున్నాడు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన కౌసర్ అలీ అజీజ్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు.

అసలేం జరిగిందంటే..?

అజీజ్ చత్తీస్గఢ్ లోని భూపాలపట్నంలో బీడీ లీఫ్ మేనేజర్‌గా కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తు న్నాడు. ఈ క్రమంలోనే అత్రం నారాయణ అనే స్థాని కుడి ద్వారా మావోయిస్టులు వర్గీస్, భాస్కర్, దిలీప్ ఉంగ, వెల్లాలు పరిచయమయ్యారు. 2014 సంవ త్సరం నుంచి అజీజ్ ప్రతి సంవత్సరం మావోయిస్టు పార్టీ నాయకులను కలవడం జరుగుతుంది. వారికి ఎలాంటి అవసరాలున్నా అజీజ్కు మెసేజ్ వచ్చేది. అజీజ్ నారాయణ, మారుపాక రామయ్యల ద్వారా మావోయిస్టులకు వస్తువులను చేరవేస్తుంటాడు. 2022లో అజీజ్ మంచిర్యాల్కు చెందిన రవూఫ్ పేరు మీద కాంట్రాక్టు తీసుకుని వ్యాపారం చేస్తున్నాడు. ఈమేరకు కొద్దిరోజుల క్రితమే మావోయిస్టులకు 13 లక్షలు పార్టీఫండ్ కింద అందజేశాడు. కరీంనగర్లో కొన్ని వస్తువులను కొనుగోలుచేసి, హవాలా ద్వారా డ బ్బులు తెప్పించుకున్నాడు. ఈనెల 10 న అజీజ్, మొ హమ్మద్ అబ్దుల్ రజాక్, రాఘవ్‌కౌసర్ లు మావోయి స్టులకు డబ్బులుచేరవేసేందుకు వెళ్తుండగా కాటారం పోలీసులకు చిక్కారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో మొత్తం 12 మందిపై కేసులు నమోదు చేశారు. నలుగురిని అరెస్ట్ చూపడగా, మహహ్మద్ రవూఫ్, ఆత్రం నారా యణ, మారుపాక రామయ్య వర్గీస్, భాస్కర్, దిలీప్, ఉంగా, వెల్లాల్ పరారీలో ఉన్నట్లుగా ఎస్పీ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో సమర్ధవంతంగా పనిచేసిన ఓఎస్డీ అశోక్ కుమార్, కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి, కాటారం సీఐ రంజిత్ రావు, కాటారం ఎస్సై శ్రీనివాస్, మహా దేవాపూర్ ఎస్సై రాజకుమార్, కాళేశ్వరం ఎస్సై లక్ష్మణరావు,కొయ్యూరు ఎస్సై నరేష్, అడవి ముత్తారం ఎస్ఐ సుధాకర్ లను ఎస్పీ సురేందర్ రెడ్డి అభినందించారు.

ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులు చేస్తాం

- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-కాజీపేట



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివద్ధి పనులు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు.గురువారం వినయ్ భాస్కర్ కాజీపేట దర్గా లోని రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్ ను పరిశీలించారు.స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసు కున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్స రాలుగా కాజీపేట రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్ తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కారిం చడానికి తగిన ప్రతీ పదనలు రూపొందించాలని అన్నారు. ఆర్‌ఓబీ ద్వారా ప్రజల ఇండ్లు ఎవరు నష్ట పోకుండ తగిన ప్రతిపదనలు ఉండా లని అధికారులకు సూచించారు. యేళ్ళా తరబడి నివాసం ఉంటున్న నిరుపేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల పక్షపాతి అన్నారు. 30 తారీకు వరకు జీవో నెంబర్ 58 ద్వారా ఇళ్ల పట్టాలకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారని అర్హులైన నిరుపేదలందరూ దరఖాస్తు చేసుకోవాల న్నారు. పట్టాల కొరకు దళారులు ఎవరికీ డబ్బులు ఇవ్వాకుడాదని సూచించారు. ఈ కార్యక మంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, ఆర్డీవో వాసు చంద్ర, కాజీపేట తాసిల్దార్ కిరణ్ కుమార్, కాజీపేట దర్గా పీఠాధిపతి కుశ్రు పాషా, కార్పొరేటర్ ఏలకంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరించాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు


నవతెలంగాణ-భూపాలపల్లి



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని విధుల్లో చేరకుంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని ప్రభుత్వం బెదిరించడం నిజంగా దుర్మార్గమని టిపిసిసి సభ్యులు, భూపాల పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావులి మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు జేపీఎస్ లు, ఓపీఎస్ లు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 14వ రోజుకు చేరుకుంది.కాగా, వారి సమ్మెలో గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యద ర్శులు విధుల్లో చేరకుంటే ఉద్యోగాల నుంచి తొలగి స్తామని కార్యదర్శులకు ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతున్నదని విమర్శించారు.పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి కార్యదర్శులకు నోటీసులు జారీ చేయడం దురదష్టకరమని, ప్రభుత్వం ఇలాంటి బెది రింపులు మానుకోవాలని హితవుపలికారు. ఈ బెది రింపులు మానకుంటే కార్యదర్శులను ప్రభుత్వం టెర్మినేట్ చేయడం కాదు ప్రభుత్వానికి కొద్ది నెలల్లోనే తెలంగాణ ప్రజలే టెర్మినేట్ చేస్తారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ఎవరూ అధైర్య పడొద్దని మీకు తెలంగాణ సమాజం మొత్తం అండగా ఉంటుం దని అన్నారు. మీ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ తరపున కోట్లాడతామని పేర్కొ న్నారు. పోటీ పరీక్షలు రాసి, ఎంపిక ప్రక్రియ ద్వారా కొలువులు పొందిన వారిపైనా అణచివేత విధానాన్నే అవలంబిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజానికి, మూడేళ్ల తర్వాత సర్వీసు రెగ్యులరైజ్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వమే ప్రకటించింది. ఆ తర్వాత మరో ఏడాది పాటు పొడిగించింది. నాలుగేళ్ల తర్వాత కూడా కుదరదు అంటే ఎలా అని ప్రశ్నించారు. అంతేకా కుండా, ఈమధ్యే వేతన సవరణ కోరుతూ ఆందో ళనకు దిగిన విద్యుత్తు శాఖలో ఆర్టిజన్లను విధుల్లోంచి తొలగించిందనీ గుర్తు చేశారు. ఇలా బెదిరింపులు, అదిరింపులతో ఉద్యోగులను లొంగదీసుకోవడం ఈ కేసీఆర్ సర్కారుకు పరిపాటిగా మారిందని ఆయన మండిపడ్డారు. కార్యదర్శుల ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు పిప్పాల రాజేందర్, అంబాల శ్రీనివాస్, విజయ్, రమేష్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్-భూపలపల్లి, ములుగు, జనగామ
శుక్రవారం 12 మే 2023





సంక్షిప్త వార్తలు............



గ్రామీణ కళాకారులకు శ్రీను బాబు అభినందన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవ్ పూర్ మండలంలో మంగళవారం చిరుతల రామాయణం నాటిక ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు హాజరై చిరుతల రామాయణం ఎంతో ఉపయోగకరం అన్నారు. కళకు జీవం పోస్తున్న గ్రామీణ కళాకారులను అభినందించారు. పల్గుల గ్రామంలో చిరుతల రామాయణం ప్రదర్శన నిర్వహించడం పట్ల హర్షంవ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : సర్పంచ్

నవతెలంగాణ- తాడ్వాయి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బీరెల్లి సర్పంచ్ జాజ చంద్ర అన్నారు. మండలంలోని బీరెల్లి గ్రామంలో గురువారం పీఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాజ చంద్రం మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించిందని, ఏ వన్ గ్రేడ్ 2060 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యం 2040 రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనసూర్య సదానందం, వార్డు మెంబర్లు బెజ్జూరు వెంకన్న, మెంతని శ్రీను, కొనుగోలు కేంద్రం సెంటర్ నిర్వాహకులు దాయ వెంకటేశ్వర్లు (కోడి), కారోబార్ వంగరి పుల్లయ్య, నాయకులు గడదాస్ సత్యం, లక్ష్మణ్, రాము, సురేష్, బాసాని సత్యనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



చెరువు పూడికతీత పనులు

నవతెలంగాణ-తరిగొప్పుల


మండల పరిధి లోని జాలుబాయ్ తండా,పంతులు తండా, మాన్సింగ్ తండా లలో లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మనోస్ యునిదాస్ వారి సహకారంతో లోడి సంస్థ డైరెక్టర్ విజయ పాల్ రెడ్డి ఆదేశానుసారం గురువారం చేరువు పూడికతీత కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో చెరువులో నీరు నిలువ ఉండక పోవడం వల్ల నీటి ఎత్తడి ఏర్పడుతుందని కావున రాబోవు కాలంలో ఎలాంటి నీటి ఎత్తడి ఏర్పడకుండా చెరువులో పూడికతీత పనులను ప్రారంభించామన్నారు. దీంతో భూగర్భ జలాలు పెరిగి బావుల్లో నీరు సమద్ధిగా లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కొడం, సత్య నారాయణ, రవీందర్, బిచ్చు, తిరుమల, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభా విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం లోని వజినేపల్లి గ్రామపంచాయతీ గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్, పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన ఆకుదారి మాధవి, ఒడిదల త్రిష, బొచ్చు శైనిశ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మండల్ జనం సాక్షి విలేఖరి గోక సదానందం ఘనంగా వారికి శాలువలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు వారికి ప్రతిరోజు స్కూల్ కి పంపుతూ పై చదువులు చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలని విధంగా వారిని ప్రోత్సహించాలని అన్నారు. మిమ్మల్ని ఎంతో కష్టపడి చదివిస్తున్న మీ తల్లిదండ్రులకు మంచి పేరు రావాలంటే ఉన్నతమైన చదువులు చదివి వారి యొక్క సంతోషాన్ని మీరు నిలబెట్టాలని సూచించారు. మనవజినేపల్లి గ్రామం నుంచి చదువుకునే వయసులో చదువులు మానేసి ఇంటికాడ ఉంటే మంచిది కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు బొచ్చు రాజులు సులోచన, ఆకు దారి సడవలి పోచమ్మ, ఒడిదల కుమారస్వామి పద్మ. వార్డు సభ్యులు జక్కుల లక్ష్మి, గోక శ్రీనివాస్, కావట్టి మల్లయ్య, అక్కల స్వామి, అంగన్వాడి ఆయా భూపెల్లి సుశీల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని మోట్లపల్లి జడ్పీ హైస్కూల్ కు చెందిన జంగా సుశాంత్ యాగ విజయ్ షూటింగ్ బాల్ క్రీడా విభాగంలో జాతీయస్థాయికి ఎంపికైనట్లు జిల్లా షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి గుండెల్లి రాజయ్య తెలిపారు. ఇటీవల నారాయణపేట జిల్లాలోని మక్తల్ మినీ స్టేడియంలో నిర్వహించిన 42వ రాష్ట్రస్థాయి షుటింగ్ క్రీడలో సుశాంత్ విజయ్ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని ఈనెల 25 నుంచి 27వ తేదీలో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరుగు జాతీయ క్రీడా పోటీలో తెలంగాణ జట్టు తరపున పాల్గొననున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు స్థానిక సర్పంచి నరహరి పద్మ వెంకటరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ గోపాల్ రెడ్డి, కుమార్ ఆర్థిక సహాయం అందించి అభినందించారు.

7 లీటర్ల గుడుంబా స్వాధీనం

నవతెలంగాణ-తరిగొప్పుల

ప్రభుత్వ నిషేధిత గుడుంబా సరఫరా చేస్తున్నరాన్న ముందస్తు సమాచారంతో గురువారం ఉదయం మండల పరిధిలోని అంకుశపూరం గ్రామంలో తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద ఏడు లీటర్‌ల గుడుంబా పట్టుబడిందని స్థానిక ఎస్సై దుదిమెట్ల నరేష్ తెలిపారు.

కార్యదర్శుల సమ్మె విరమింపజేయాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-గోవిందరావుపేట



తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయతి సెక్రటరీలను న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి తక్షణ మే సమ్మెను విరమింపజేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కా ర్యదర్శి ఆనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. గురు వారం డివైఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ సమావేశం మం డలంలోని పస్రా గ్రామంలో జరిగింది. ముఖ్యాతిథిగా హజరైన వెంకటేష్ మాట్లాడుతూ రెండువారాలుగా నిర వధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రట రీలకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సెక్రటరీల సకల సేవలను ఉపయోగించుకుంటుందన్నారు.ముగిసిన ప్రొబిషన్ పిరియడ్ ను దష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన జీవోకు కట్టుబడి వారిని క్రమబద్ధీకరించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. మొదటగా మూడేళ్ల ప్రొబిషన్ పిరియడ్ అని తర్వాత ముఖ్యమంత్రి మరో సంవత్సరకాలం పెంచి మొత్తం నాలుగు సంవత్సరాల కాలం పూర్తయిన తర్వాత కూడా క్రమబద్ధీకరణలో తాత్సారం చేయడం సరియైంది కాదన్నారు. చాలా రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం చర్చలకు పిలిచి బేషరతుగా సమ్మె విరమింపజేయాలని చెప్పారు. తక్షణమే చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్ల అన్నింటిని నెరవేర్చాలని కోరారు.పంచాయితీ కార్యదర్శులను ప్రభుత్వం బెదిరించకుండా డిమాండ్లు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్,జిల్లా నాయకులు బి.సంజీవ,సిరిపల్లి జీవన్,జక్కు వేణ్, పిట్టలఅరుణ్, కందుల శ్రావణ్,తీగల సందీప్,మదాసు శ్రావణ్, పల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు వాడితే చర్యలు తప్పవు

- జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి

నవతెలంగాణ-మల్హర్‌రావు



పల్లెలు పచ్చదనంతో పరిమలిల్లాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకతి వనాలు, నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు వాడిపోకుండా చూడాలని మండల పరిషత్, ఐజీస్ అధికారులను భూపాలపల్లి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎల్ విజయలక్ష్మి ఆదేశించారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఈజీఎస్, కార్యాలయం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో నాటిన, నర్సరీల్లో పెంచుతున్న మొక్కలకు ఉదయం, సాయంత్రం రెండు పూటలు నీరు పెట్టాలన్నారు. మొక్కలు వాడిపోకుండా ప్రతి మొక్కను బతికించాలి, మొక్కలు వాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధిహామీ పథకంలో కూలీలకు వెజ్ పేమెంట్, లేబర్ మొబిలైజేషన్, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పిర్ వెరిఫికేషన్ తదితర వాటిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అనంతరం ఎంఎల్‌పిపి ప్లాంటేషన్ పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. మొదటి సరిగా వచ్చిన ఆమెను మండల పరిషత్,ఈజీఎస్ అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ఏఈ అశోక్, ఎంపిఓ విక్రమ్, ఏపీఓ హరీష్, సూపర్ డెంట్ శ్రీరామమూర్తి,జూనియర్ అసిస్టెంట్ ఆదిత్య,ఈజీఎస్ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్ పాల్గొన్నారు.

జేపీఎస్‌ల డిమాండ్లు పరిష్కరించాలి : కేవీపీఎస్


నవతెలంగాణ-భూపాలపల్లి



తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయతి సెక్రటరీలను న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి తక్షణమే సమ్మె ను విరమింపజేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల నిరవధిక దీక్షలకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గత రెండువారాలుగా నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సెక్రటరీల సకల సేవలను ఉపయోగించుకుంటూ వారి పట్ల సవతి తల్లి ప్రేమ కనబరుస్తుందన్నారు ముగిసిన ప్రొబిషన్ పిరియడ్ ను ధృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన జీవోకు కట్టుబడి వారిని క్రమబద్ధీకరించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ప్రాథమిక అవసరాలు తీరని 15వేల రూపాయల జీతాలతో 60/70 కిలోమీటర్లు ప్రయాణం చేసి వారి విధులు నిర్వర్తిస్తున్నా రెగ్యులరైజ్ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. మొదటగా మూడేళ్ల ప్రొబిషన్ పిరియడ్ అని తర్వాత ముఖ్యమంత్రి మరో సంవత్స రకాలం పెంచి మొత్తం నాలుగు సంవ త్సరాల కాలం పూర్తయిన తర్వాత కూడా క్రమబద్ధీకరణలో తాత్సారం చేయడం చూస్తుంటే ఇది మాటల ప్రభుత్వమే గాని చేతల ప్రభుత్వం కాదని స్పష్టమవుతుందన్నారు. ఈ జీతభత్యాలు కూడా ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకంగా ఇస్తున్నారని చెప్పారు 9,000 మంది పంచాయతీ సెక్రటరీల క్రమబద్ధీకరణ డిమాండ్ న్యాయబద్ధమైనదన్నారు. పక్క రాష్ట్రంలో రెండేళ్ల కాలానికే సెక్రెటరీలను క్రమబద్ధీకరణ చేసిన విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం మర్చిపోవొద్దు అన్నారు.చాలా రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం చర్చలకు పిలిచి బేషరతుగా సమ్మె విరమింపజేయాలని చెప్పారు. నెలరోజుల తర్వాత రెగ్యులర్ చేస్తామని మాట దాటవేయడం మంచిది కాదన్నారు. చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

గ్రామాలలో ఇతర విభాగాల ఉద్యోగులు

నవతెలంగాణ -తాడ్వాయి



పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్న కారణంగా గ్రామాలలో పారిశుధ్యం పేరుకుపోతున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో తాత్కాలిక సెక్రటరీలుగా ఇతర విభాగాల ఉద్యోగులను అలాట్ చేస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక తాసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్ తో కలిసి స్థానిక ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ అధ్యక్షతన మండలస్థాయి అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ మండలంలో 18 గ్రామ పంచాయతీల గాను 11మంది ఇతర విభాగాల ఉద్యోగులను వివిధ గ్రామపంచాయతీలకు తాత్కాలిక సెక్రటరీలుగా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రేపటి నుండి గ్రామపంచాయతీలో వారి విధులతో పాటు గ్రామపంచాయతీలో ఏ సమస్య అయినా ముఖ్యంగా శానిటేషన్ పనులను ఇబ్బందులేకుండా నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. ఈ తాత్కాలిక బాధ్యతలు ప్రభుత్వం నిర్ణయం మేరకు మండల కమిటీ ఏర్పాటు చేసి నిర్వర్తించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఎంపీఓ శ్రీధర్, ఇతర శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యురాలు జడల రాజేశ్వరి

నవతెలంగాణ-భూపాలపల్లి



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని సభ్యురాలు జడల రాజేశ్వరి డిమాండ్ చేశారు గురువారం జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాజేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. జిల్లాలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా నిర్మించిన వసతి గహాలను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఐటిఐ కళాశాలకు కేటాయించిన భవనాన్ని ప్రగతి భవనం కేటాయించడం వల్ల విద్యార్థులకు సొంత భవనం లేక అద్దె భవనాల్లో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. భూపాలపల్లిలో పీజీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలని అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు ఎస్.కె చోటు, ఎండి హీన, బాణాల నాగమణి, బాణాల లలిత, అముదాపురం వైష్ణవి, గడ్డం స్వరూప, పొన్నగంటి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

గిరి వికాస్ బోర్ ప్రారంభం

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం లోని ములుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బొగ్గుల పల్లెలో గిరిజనులకు గిరివికాస్ పతకం ద్వారా మంజూరైన బోర్‌ను గురువారం సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ పనుల డబ్బులు చెల్లించాలి

- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్

నవతెలంగాణ - ములుగు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో భాగంగా గతేడాది చేసిన పనికి డబ్బులు రాలేదని వాటిని వెంటనే చెల్లించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ అన్నారు. మండలంలోని పత్తిపల్లి గ్రామ పరిధి చింతలపల్లిలో ఉపాధి హామీ కూలీలను గురువారం ఉదయం కలిసి వారి పని వివరాలు, హాజరు, డబ్బుల చెల్లింపు వివరాల గురించి మెట్ వర్మను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన కూలీల సమస్యలను ఏపిఓకి చరవాణి ద్వారా సమాచారం తెలిపి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తరువాత కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. క్రమ క్రమంగా నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. ఈ పథకాన్ని రక్షించుకోవాల్సిన భాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు అరటి పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భుక్య మురళి,ముత్త కొమురయ్య, ఏనగందుల మొగిలి,ముత్త సంపత్, మామిడాల కోమల్ రెడ్డి,గుంటి రవి,జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



మావోయిస్టులకు సహకరించొద్దు

- ఎస్ఐ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ -తాడ్వాయి

మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ చవళ్ళ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం గంగారం గ్రామ పంచాయతీ పరిధి అన్నారం, గుత్తికోయగూడెంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఉదయమే గుత్తి కోయ గూడెం వెళ్లి సోదాలు నిర్వహించారు. అందరిని ఒకే వద్దకు పిలిచి, సమావేశపరిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో అపరిచితులు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. మావోయిస్టు భావజాలం వైపు యువతను ప్రేరేపించాలని చూసిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గుడుంబా అమ్మిన తయారుచేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని అన్నారు. ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్న చట్టరీత్య శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అటాచ్డ్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, సివిల్ సిఆర్పిఎఫ్, సివిల్ పోలీస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జోరుగా.. హుషారుగా 'పరివర్తన ఉద్యమం'

- గ్రామంలో మార్పు రావాలన్నదే మా ఆరాటం
- సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛ గ్రామం పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకవచ్చేందుకు విన్నూత్న కార్యక్రమం యజ్ఞంలా కొనసాగుతుంది. ప్రజల్లో మార్పు రావాలని,గ్రామంలో మార్పు రావాలని కోరుకొని తానొక సర్పంచ్ లా కాకుండా సమాజ తత్వవేత్తలా ప్రజల వద్దకే వెళ్లి ఊరు వాడ శుభ్రం చేయడం గొప్ప సేవాకార్యం అని మా ఆరాటం,పోరాటం ప్రజల మేలుకోసమేనని సర్పంచ్ శ్రీపతిబాబు అన్నారు. గ్రామాన్ని శుభ్రం చేయడానికి కష్టపడుతుంటే, శుభ్రం చేసిన వాడల్లో రోడ్లపై చెత్త వేస్తున్నారని,ఇదంతా చేసేది ఎందుకో ఆలోచించాలని అన్నారు. పారిశుధ్య గ్రామంగా తీర్చిదిద్దడానికి చిత్తశుద్ధితో కషి చేస్తున్నామని అన్నారు. ఊర్లో ఇంటి నుండే నేరుగా చెత్త బుట్టలతో గ్రామ పంచాయతీ ట్రాక్టర్, బొలెరో వాహనం ద్వారా చెత్త ను సేకరిస్తున్నామన్నారు.అయినా ప్రజల్లో మార్పు రావడం లేదని అన్నారు. ప్రజల ఆలోచన విధానంలో మార్పు రావాలన్నదే మా ఆశ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్వవెన మధు, తుమ్మ సందీప్,కాలనీ వాసులు,పారిశుధ్య కార్మికులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్

నవతెలంగాణ-జనగామ

ప్రజా సమస్యల పరిష్కారం పై పోలీసు అధికారులు ప్రత్యేక శ్రద్ధ పరచాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశించారు. ప్రజల వద్దకు పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ చరిత్రలో తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనర్ స్థాయి అధికారి మొదటి సరిగా జనగామ డిసిపి కార్యాలయంలో గురువారం పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిశీలించిన అనంతరం సంబంధిత పోలీస్ అధికారులకు సమస్య పరిష్కారంకై పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డిసిపి సీతారాం, ఏసీపీ దేవేందర్ రెడ్డి, జనగామ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ తో ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళ ఇన్‌చార్జి గా భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా నాయకులు జనగామ జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి ని నియోజకవర్గ మహిళ ఇంచార్జ్‌గా తెలంగాణ రాష్ట్ర తొలిమాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య గురువారం నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. వీరి వెంట ఎంపిపి చిట్ల జయశ్రీ, జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐటీడీఏ ఉద్యోగి మృతి

నవతెలంగాణ -తాడ్వాయి



మండలం లోని మొండాలతోగు సమీపంలో సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐటీడీఏ (డి డబ్ల్యూ డబ్ల్యూ) ఎలక్ట్రిషన్ ఎండి అలీముద్దీన్(56) మృతి చెందాడు. డ్రైవర్ తాళ్లపల్లి శ్రీనివాస్(57) తీవ్రంగా గాయాల పాలైన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం ఆరు గంటల సమయంలో ఎండి అలీముద్దీన్ (ఎలక్ట్రిషన్) ఐటిడిఏ జీప్ డ్రైవర్ తాళ్లపల్లి శ్రీనివాస్ లు ఇరువురు కలిసి ఏటూర్ నాగారం నుండి ఆఫీస్ పని నిమిత్తం ఏపీ 36 కే 4610 నెంబర్ గల కమాండర్ జీబు పై హన్మకొండకు వెళ్లి తిరిగి సాయంత్రం వస్తున్న క్రమంలో పస్రా, తాడ్వాయి మధ్యలో మొండాల తోగు వద్దకు చేరుకోగానే అతివేగంగా వస్తున్న జీవు ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను తప్పించబోయి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టాడు. దీంతో ఎలక్ట్రిషన్ ఎండి అలీముద్దీన్, డ్రైవర్ శ్రీనివాస్ తీవ్ర గాయాల పాలయ్యారు. ఇరువురిని108 లో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఐటీడీఏ ఎలక్ట్రిషన్ ఎండి అలీముద్దీన్ మృతి చెందాడు. డ్రైవర్ శ్రీనివాస్ తీవ్ర గాయాల పాలయి చికిత్స పొందుతున్నాడు. పోలీసులు ప్రమాదానికి గురైన డ్రైవర్ తాళ్లపల్లి శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

అకాల వర్షాలు, గాలి దుమారాలతో తడిసిన,రంగు మారిన,మొలకెత్తిన వరి, మిర్చి పంటలను మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య డిమాండ్ చేశారు గురువారం మండలంలోని ఎడ్లపల్లి, కొయ్యూర్ కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఇటీవల మండలంలో వరుసగా కురుస్తున్న అకాల వర్షాలకు అరబోసిన వరి, మిర్చి వరదల్లో కొట్టుకుపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.వడగండ్ల వాన,గాలి దూమరంతో నెలమట్టమైన ఇండ్లు,ఇంటి గోడలకు అధికారులు సర్వేలు నిర్వహిం నష్టపరిహారం అందించాలన్నారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల్లో ఆందోళనలు, రాస్తోరోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనగామ స్వరూప బాపు, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ సంగ్గెం రమేష్, రైతులు పాల్గొన్నారు.



ఆడబిడ్డ వివాహానికి అండగా 'బబ్బురి'

నవతెలంగాణ-దేవరుప్పుల

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు పుస్తే మట్టేలు అందజేస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నాడు పెద్దమడూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు బబ్బురి శ్రీకాంత్ గౌడ్.ఇప్పటికే పదుల సంఖ్యలో పేదింటి ఆడబిడ్డల వివాహాలకు పుస్తె మట్టేలు,ఆర్థిక సహాయం అందజేస్తూ వారి కుటుంబాలకు అండగా నిలిచాడు.మండలంలోని పెద్దమడుర్ గ్రామానికి చెందిన బోనగిరి రేణుక-యాదగిరి దంపతుల కూతురు సంధ్య వివాహ మహోత్సవం సందర్భంగా పుస్తె మట్టెలు అందజేశారు.వివాహానికి చేయూతనందించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ కు వధూవు తల్లిదండ్రులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బబ్బూరి నాగరాజు కారుపోతుల శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు, చంద్రగిరి సంపత్, పెద్దగోని శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్ల లో హనుమాన్ శోభ యాత్ర

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లూట్ల గ్రామంలో హనుమాన్ శోభ యాత్ర గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో లోని ప్రధాన వీధుల్లో శ్రీ హనుమాన్ భక్తులు నగర సంకీర్తన లు చేస్తూ ఊరేగింపు గా ర్యాలీ నిర్వహించారు. ఈ శోభ యాత్ర యాత్ర సర్పంచ్ చిట్ల స్వరూపరాణిభూపాల్ రెడ్డి భక్తులతో కలసి నిర్వహించడం జరిగింది.





వధూవరులను ఆశీర్వదించిన పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

మండల పరిధిలోని బుధరావుపేట, కొత్తూరు, అశోక్ నగర్ గ్రామాల్లో జరిగిన పలు వివాహాది శుభ కార్యాలకు స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాశరావు, వైస్ ఎంపిపి రామ సహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, జెడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, ఎంపీటీసీ బోడ పూలు భారతి, సర్పంచ్ లు కాస్త ప్రవీణ్ కుమార్, హట్య, బుస రమఅశోక్, గొర్రె కవితా రవి, వల్లెపు సోమయ్య, భాష బోయిన ఐలయ్య,వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీసాయి ట్రస్ట్ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నడికూడ

చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి నిరాశ్రయురాలైన బాలికను ప్రభుత్వ శిశుగృహం వారు చేరదీసి విద్యాబుద్ధులు నేర్పించిన పిదప కాలేజీ ఎటు హోంలో ఆదర్శ వివాహానికి సిద్ధమైన కర్లకంటి రమ్యకు శ్రీ సాయి ట్రస్ట్, మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పోలంపల్లి విజేందర్‌రెడ్డి, ప్రభావతి దంపతులు వారి సాయిట్రస్టు తరపున రమ్య వివాహానికి చీర, రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా మానవత్వంతో స్పందించి ఆదర్శంగా నిలిచిన విజేందర్‌రెడ్డి, ప్రభావతిలకు ఐసీడీఎస్ పరకాల సిడిపిఓ భాగ్యలక్ష్మి, సూపర్వైజర్ కవితలు కతజ్ఞతలు తెలిపారు.

నేడు మండలంలో మంత్రుల పర్యటన

నవతెలంగాణ-దుగ్గొండి

దుగ్గొండి మండలంలో నేడు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటనలు చేయనున్నారు. ఇటీవల మార్చి నెలలో కురిసిన అకాల వర్షాలు వడగండ్ల వానలకు దెబ్బతిన్న పంటల నష్టపరిహారం పంపిణీ పాటు బిటి డబుల్ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన,పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రులు హాజరు కానున్నట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.15 కోట్ల వ్యయంతో గిర్నిబావి నుండి దుగ్గొండి వరకు నూతనంగా నిర్మించనున్న బిటి డబుల్ రోడ్డుకు శంకుస్థాపన పనులు గిర్నిబావిలో, అలాగే దుగ్గొండి మండలంలోని చలపర్తిలో రూ.8 కోట్లతో నూతనంగా నిర్మించిన 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం ప్రారంభోత్సవం, ఇటీవల 2023లో కురిసిన వండగండ్ల వర్షానికి మండలంలో నష్టపోయిన రైతులకు పంటనష్టపరిహారం పంపిణీ కార్యక్రమం చలపర్తిలో చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వివరించారు. జిల్లా కలెక్టర్, వివిధశాఖల అధికారులు పాల్గొంటారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమాలకు దుగ్గొండి మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, కన్వీనర్లు, క్లస్టర్ బాధ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనాలని తెలిపారు.

ఎస్ఐ అనిల్‌ను సర్వీస్ నుండి తొలగించాలి



నవతెలంగాణ-శాయంపేట

ముస్లిం విద్యార్థిని పట్ల అనుచితంగా ప్రవర్తించిన జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్‌ను సర్వీస్ నుండి తొలగించాలని అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్న ముస్లిం విద్యార్థిని, ఎస్సై అనిల్ సతీమని మధ్య గొడవ జరగడంతో విషయం తెలుసుకున్న ఎస్సై వెళ్తున్న బస్సును వెంబడించి బస్‌స్టాండ్‌కి వెళ్లకుండా మధ్యలో అడ్డగించాడని తెలిపారు. ముస్లిం విద్యార్థిని పట్టుకొని దౌర్జన్యంగా బస్సు నుండి దింపివేసి కొట్టాడని, కాలుతో తన్ని దౌర్జన్యం చేసిన అనిల్‌ను కఠినంగా శిక్షించాలని అన్నారు. మహిళలకు రక్షణగా ఉండే పోలీసులే ఇలాప్రవర్తించడం పట్ల ప్రజల్లో పోలీస్ వ్యవస్థపైన నమ్మకం పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థిని పట్ల అమానుషంగా ప్రవర్తించిన ఎస్సై అనిల్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొంగర విజయ్, ఉపాధ్యక్షులు నరేష్, తరుణ్, కన్నా, శివ నాగులు, చింటు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్యపై అవగాహన కల్పించాలి



నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని స్థానిక సర్పంచ్ ఆకుతోట రాజేష్ అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. మండలంలోని నేరేడుపల్లిలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం గురువారం నిర్వహించగా సర్పంచ్ హాజరై మాట్లాడుతూ మిషన్‌వాత్సల్య పథకం కోసం గ్రామంలో తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలను గుర్తించి మిషన్ వాత్సల్య పథకంలో ఎంపిక చేసి తీర్మానంచేసి జిల్లాస్థాయి కమిటీకి పంపించాలని సర్పంచ్ రాజేష్ అన్నారు. ఈ పథకంలో ఎంపికైన బాలలకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భాగస్వామ్యంతో నెలకు రూ.4వేలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రాజు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కమ్మలకుంట తండాలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్‌బీసీఐ రిజనరేటివ్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్ లో భాగంగా మారి సంస్థ ఆధ్వర్యంలో గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ పీయు మేనేజర్ టి.శ్రీధర్ మాట్లాడుతూ నేలను సారవంతం చేయడానికి పచ్చిరొట్ట పైరు, చెరువు మట్టి, పెంటమట్టి వేసుకోవాలని సూచించారు. అలాగే గొర్లమందలు పెట్టుకోవాలని, వర్మి కంపోస్టు, పత్తి కట్టే మొదలైన వాటిని భూమిలో కలియదున్నాలన్నారు. ఈ పద్ధతులు పాటించడం వలన నేలలో సేంద్రియ కర్బనం పెరిగి నేల సారవంతం అవుతుందని చెప్పారు. మారి సంస్థచే ఏర్పాటు చేయబడిన ప్రజ్వల్‌సంస్థ తరపున రైతులకు సిటీ కంపోస్టు అందిస్తామని నేల కోతకు గురయ్యే ప్రదేశాలలో ప్లాంటేషన్ కోసం మొక్కలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్త పి.వెంకటలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు ఎమ్మెల్సీ పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని అప్పయ్యపల్లెకు చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాంపూరి సంజీవరావు భార్య విమల అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి సందర్శించి ఆమెను పరామర్శించారు. ఆమెఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ వెంట మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, స్థానిక సర్పంచ్ రఘుసాల సంజీవరావు, నాయకులు జనగాం సత్యం, సిరికొండ యువసేన జిల్లా నాయకులు బెరుగు రాకేష్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, నాయకుల తోకల సమ్మిరెడ్డి, ఎస్ కే గౌస్, పెండెం శీను, నాగరాజ్, రాజన్న, గణేష్, రాజు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్‌తో దీర్ఘకాలిక ఆదాయం



నవతెలంగాణ-దుగ్గొండి

రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయడంవల్ల దీర్ఘకాలికఆదాయం పొందవచ్చునని నర్సంపేట ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి అన్నారు. మండలంలోని లక్ష్మీపు రంలోని రైతువేదికలో గురువారం ఉద్యానశాఖ, రామ్‌చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆయిల్‌ఫామ్‌పంటపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి జ్యోతి మాట్లాడుతూ పంట సాగు, యాజమాన్య పద్ధతులు, నీటి యాజమాన్యం, కలుపు నివారణ, తెగుళ్ళ నివారణ చర్యలు వివరించారు. రామ్ చరణ్ ఇండస్ట్రీస్ మేనేజర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ దిగుబడులు, ధరలు, ఆయిల్ ఫామ్ చట్టాన్ని తెలియజేశారు. సర్పంచ్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు అధికారులు, ఇండస్ట్రీస్ ప్రతినిధులు ఎప్పటికప్పుడు తగు సూచనలు, సలహాలు ఇస్తూ రైతులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జీవన్ కుమార్ రైతు కో-ఆర్డినేటర్లు, రైతులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నెక్కొండరూరల్

నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామసర్పంచ్ బానోతు శ్రీధర్‌నాయక్ అన్న కుమారుడు కృష్ణానాయక్-వెన్నెల రాదల వివాహానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, అలంఖానిపేట సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి, మాజీ వైస్ ఎంపీపీ దొనికేన సారంగపాణి, మాజీ స్టేట్ మార్క్ ఫైడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి , పబ్లిక్ ప్రాసిక్యూటర్ అబ్దుల్ నబి,మాజీ సర్పంచ్ బల్ల వెంకన్న, బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చలివాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి

పరిశీలించిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల-జోగంపల్లి గ్రామాల మధ్య చలివాగుపై రూ.7.30 కోట్లతో నిర్మించిన బ్రిడ్జి నిర్మాణం ఎట్టకేలకు పూర్తయింది. దీంతో శాయంపేట, రేగొండ మండలంలోని గ్రామాలకు వెళ్లడానికి మార్గం సుగగమైంది. మండలంలోని జోగంపల్లి శివారులోని మధ్యతరహా ప్రాజెక్టు చలివాగులో సమృద్ధిగా నీరునిండి అలుగుపడినప్పుడల్లా ఉధృతంగా నీరు ప్రవహించి కొప్పుల జోగంపల్లి గ్రామాల మధ్య ఉన్న లో లెవెల్ నుండి ఉధృతంగా నీరు ప్రవహించి రెండు గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించిపోయేవి. దీంతో కొప్పుల వాసులు వసంతాపూర్, ప్రగతి సింగారం, పత్తిపాక గ్రామాల మీదుగా శాయంపేట మండల కేంద్రానికి వచ్చేవారు. వసంతపూర్ కొప్పుల గ్రామాల మధ్యలో లెవల్ పై నీరు ప్రవహిస్తే రూపురెడ్డిపల్లె, చెన్నాపూర్, పరకాల, మాందారిపేట మీదుగా మండల కేంద్రానికి చేరుకునేవారు. వర్షాకాలంలో లోలెవెల్ వంతెన పైనుండి ఉధతంగా నీరు ప్రవహించిన సందర్భాల్లో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. ఇదేవిషయమై అప్పటి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి దృష్టికి మాజీ వైస్ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి,మాజీజెడ్పిటిసి రమాదేవి తీసుకెళ్లడంతో స్పందించిన మధుసూదనాచారి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి 2018లో సీఎం ప్రత్యేక ప్యాకేజీ నుండి చలివాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 7 కోట్ల 30 లక్షల నిధులు మంజూరు చేయించారు. కాంట్రాక్టు దక్కించుకున్న గుత్తేదారు పనులు చేపట్టి ఇటీవల బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశారు.

దీంతో బ్రిడ్జిపై నుండి రాకపోకలు కొనసాగుతున్నాయి. దీంతో కొప్పుల గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేరినట్లయింది.

బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్సీ

చలివాగుపై నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి గురువారం సందర్శించి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడం వల్ల ప్రజల ఇబ్బందులు తొలగినాయా అని నాయకులను అడిగి తెలుసుకున్నారు.

శాయంపేట, రేగొండ మండలాల ప్రజల కష్టాలను గుర్తించి బ్రిడ్జి నిర్మాణానికి సీఎం కేసీఆర్ నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించినందుకు ఎమ్మెల్సీ మధుసూదనాచారికి మాజీ జెడ్పీటీసీ వంగాల రమాదేవి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గీ రమేష్, నాయకులు తోకల సమ్మిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించాలి : జేఏసీ

వ్యాపార సంఘాల నిరసనకు మద్దతు పలికిన అఖిలపక్ష నాయకులు



నవతెలంగాణ-పరకాల

అమరుల పోరాట స్ఫూర్తి ఇంకా పరకాల ప్రజల్లో కనిపిస్తూనే ఉంటుంది. ఆ మహనీయుల స్ఫూర్తితో పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించా లని గురువారం పరకాల పట్టణానికి చెందిన వార్తక వ్యాపారులు నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్, వైఎస్సార్ తెలంగాణ పార్టీ, బిజెపి, సీపీఐ అనుబంధ సంఘాలు మద్దతు పలికి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల ప్రాంతం వ్యాపారాలు ఒకప్పుడు బ్రహ్మాండంగా జరిగేవని తెలంగాణ వచ్చాక జిల్లాల విభజనలో పరకాలకు తీవ్ర అన్యాయం జరగడంతో వ్యాపారస్తులందరం దివాళ తీసి పరకాలను వదిలేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఒకప్పటి మండల కేంద్రాలుగా ఉన్న ప్రాంతాలు జిల్లా కేంద్రాలుగా ఏర్పడి ఎంతో అభివృద్ధి చెందుతుండగా, పరకాల మండల కేంద్రంగానే ఉండి వ్యాపారాలకు అనువుగా లేకపోవడంతో వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోతు పరకాలను వదిలాల్సిన పరిస్థితి వస్తుందని గుర్తు చేశారు.

నిజాం పాలన లోనే ప్రత్యేక గుర్తింపు ఉన్న పరకాల చరిత్ర నానాటికి అడుగంటి పోతున్నదని, ఎమ్మెల్యే పట్టించుకోక పోవడంతో తీవ్రమైన అన్యాయం జరిగిందని విమర్శించారు. పరకాలకు ముందు నుండి అన్యాయం జరుగుతూనే వుందని, తెలంగాణ ఉద్యమంలో మధ్యంతర ఎన్నికలు వచ్చినప్పుడు కొండ సురేఖపై తెలంగాణ ఉద్యమకారుడు మొలుగూరి బిక్షపతి ఎమ్మెల్యేగా గెలుపొంది తెలంగాణ ఉద్యమానికి ఒక ప్రత్యేక గుర్తింపును ఇచ్చి ఢిల్లీలో తెలంగాణఉద్యమం ఘనతను చాటిచెప్పిన ఘనత మన పరకాలదాని గుర్తు చేశారు. పరకాలలో 105 ఆర్టీసీ బస్సులు తిరిగేవని ఇప్పుడు ఆర్టీసీ బస్సులు కూడా తగ్గడంతో ప్రజలు పరకాలకు రావడం తగ్గారని గుర్తు చేశారు.

నాటి నుండి నేటి వరకు పరకాల ప్రత్యేకతను, చరిత్రను, వారసత్వాన్ని పరిరక్షించడానికి ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదని,ఇకనైనా పరకాల కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయడానికి ఎమ్మె ల్యే చల్లా ధర్మారెడ్డి పూనుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కొయ్యడ శ్రీనివాస్,ఆముదాలపల్లి మల్లేశంగౌడ్, సంఘ పురుషోత్తం,బలభద్ర రాజు,చందుపట్ల రాజిరెడ్డి, దుబాసి వెంకటస్వామి,బొచ్చు వరప్రసాద్, సుమ న్, రాపర్తి విజయ, దేవులపల్లి సాయికుమార్ నేత, సతీష్ కుమార్‌నేత, కృష్ణ, సంతోష్, షేవి, వీరరావు, శీరీష, ప్రభాకర్, రాజేందర్, అశోక్, సరిత, సంధ్య,ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

దేశానికి రైతే వెన్నెముక : ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-ఖానాపురం

భారతదేశానికి రైతు వెన్నెముక లాంటోడని రైతు లేనిదే రాజ్యం లేదని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో మనుబోతులగడ్డలో రూ.29 లక్షల నిధులతో ధాన్యం నిల్వ కేంద్రం నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి భూమి పూజ చేసి శంకుస్థాపన పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుదేశానికి అన్నం పెట్టే దేవుడని రైతు కష్టాన్ని అర్థంచేసుకొని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుందన్నారు. అకాలవర్షాల వలన నష్టపోయిన రైతులకు తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ దుగ్గొండిలో పర్యటించి ఎకరానికి రూ.10వేల నష్ట పరిహారాన్ని చెల్లించాలన్న విషయం విధితమే అని తదనుగుణంగా శుక్రవారం దుగ్గొండి మండలం చలపర్తి గ్రామం నుంచి పంట నష్టపరిహార చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావుల చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా పంటనష్టపోయిన 41, 500 మంది రైతులను గుర్తించి వారికి చెక్కులను పంపిణీ చేస్తామన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఉన్నంతవరకు రైతుకు అండగా ఉంటుందని అకాల వర్షం వల్ల నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారం చెల్లిస్తామని రైతులు అధైర్యపడద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాశరావు, వైస్ ఎంపిపి రామ సహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, జెడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, ఎంపీటీసీ బోడ పూలు భారతి, సర్పంచ్ లు హట్య, బుస రమఅశోక్, గొర్రె కవితా రవి, వల్లెపు సోమయ్య, భాషబోయిన ఐలయ్య,వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పత్తిపాకలో ఆదర్శ వివాహం-అన్నీ తామైన అధికారులు



నవతెలంగాణ-శాయంపేట

అనాథ అమ్మాయి కర్లకంటి రమ్యను శాయంపేట ఎంపీడీవో కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్న వినయ్ అధికారుల, గ్రామ పెద్దల సమక్షంలో గురువారం ఆదర్శ వివాహం చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెతుకుపల్లి గ్రామానికి చెందిన కర్లకంటి రమ్యకు తల్లిదండ్రులు 2004లో చనిపోవడంతో ఎవరూలేని అనాథ బాలికగా మిగిలిపోయింది. అధికారులు చిన్నారిబాలిక పరిస్థితిని గమనించి ప్రభుత్వ బాలికాసదనంలో ఆశ్రయం కల్పించారు. బాలిక సదనంలోనే రమ్య 4వ తరగతి నుండి చదువుకుంటూ పదవ తరగతి పూర్తి చేసి, హనుమకొండలోని కాలేజ్ ఎట్ హెూమ్ లో ఇంటర్ పూర్తి చేసింది. ఆమె ఆలనాపాలన అధికారులే చూసుకుంటున్నారు. మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన అనబత్తుల వినయ్ మండల పరిషత్ కార్యాలయంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్నాడు. వినయ్ గత ఐదు నెలలక్రితం అనాథ అమ్మాయిని వివాహం చేసుకుంటానని హన్మకొండలోని జిల్లా సంక్షేమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు.

దీంతో అధికారులు వినయ్ దరఖాస్తుపై క్షేత్రస్థాయిలో విచారించి రమ్యతో వివాహం చేసేందుకు అంగీకరించి ఈనెల 11న వినయ్, రమ్య వివాహం చేయడానికి ముహూర్తం ఖరారు చేశారు. రమ్యకు తల్లిదండ్రులు లేని లోటు లేకుండా గత ఐదురోజుల నుండి బాలసదనంలో మెహందీ,మంగళస్నానం, పెండ్లి కూతురు తయారీవంటి కార్యక్రమాలను అధికారులే స్వయంగా కొనసాగించారు. గురువారం మండలంలోని పత్తిపాక గ్రామంలో గౌడ కమ్యూనిటీ భవనంలో వినయ్, రమ్యల ఆదర్శ వివాహాన్ని ఐసిపీఎస్ యూనిట్ అధికారులే అమ్మాయి తరపు బంధువులుగా ఉండి వివాహ కార్యక్రమాన్ని జరిపించారు. హనుమకొండకు చెందిన కడెం సబితశ్రీధర్ దంపతులు మట్టెలు, మంగళ సూత్రాలు చేయించి కన్యాదానం చేశారు.

ఈ వివాహ వేడుకలకు ఆర్జెడి ఝాన్సీ లక్ష్మీబాయి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, పరకాల సిడిపిఓ భాగ్య లక్ష్మి, ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి, స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, సిడబ్ల్యూసి మెంబర్స్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఐసీపీఎస్ యూనిట్ అధికారులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదర్శ వివాహం చేసుకున్న వినయ్‌ని స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు అభినందించారు.

విశ్వకర్మ సెల్ కో-కన్వీనర్‌గా తౌడోజు శ్రావణ్



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా చింత నెక్కొండ గ్రామానికి చెందిన తౌడోజు శ్రావణ్ చారిని బిజెపి విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ)సెల్ వరంగల్ జిల్లా కో-కన్వీనర్‌గా ఆ పార్టీ రాష్ట్ర విశ్వకర్మ సెల్ కన్వీనర్ పూసల బ్రహ్మాచారి, రాష్ట్ర బీజేపీ పార్టీ విశ్వ కర్మ సెల్ కో కన్వీనర్ చోల్లేటి కృష్ణమాచార్యులు నియమించారు. ఈ సందర్భంగా గురువారం శ్రావణ్ చారి విలేకరులతో మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, రాష్ట్ర పార్టీ కన్వీనర్ పూసల బ్రహ్మ చారి, కో-కన్వీనర్ చోల్లేటి కృష్ణమాచార్యులు, జిల్లాకన్వీనర్ మోహన చారిలకు ప్రత్యేక తౌడోజు శ్రవణ్ కృతజ్ఞతలు తెలిపారు.

21న అస్త్ర ఐఏఎస్ అకాడమీ ఆన్‌లైన్ స్కాలర్‌షిప్ పరీక్ష

ఎనలాగ్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీకాంత్ విన్నకోట



నవతెలంగాణ-హనుమకొండ

ప్రతిభ కలిగిన సివిల్ సర్వీసెస్ ఆశావాహులను ఎంపిక చేయడానికి ఈనెల 21వ తేదీన ఆన్లైన్ పోటీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ కు చెందిన ఎనలాగ్ ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపక సంచాలకులు శ్రీకాంత్ విన్నకోట వెల్లడించారు. గురువారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ పరీక్షల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి అగ్రగణ్యులుగా నిలిచిన వారికి వంద శాతం రైతులను ఆయన ప్రకటించారు. అస్త్ర పరీక్ష ద్వారా ఉత్తమ సివిల్ సర్వేలను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ బహుత్తర ప్రణాళికలో భాగంగా తెలంగాణ ఏపీ రాష్ట్రాల్లోని 67 జిల్లాలలో అత్యధిక మార్కులు సాధించి తొలిమూడు స్థానాలలో నిలిచేవారికి 80, 60, 50 శాతం రాయితీలతో భారీ ఉపకార వేతనాలు ఉంటాయన్నారు. రెండు గంటల సమయంలో వంద మార్కులకు ఈ పోటీ పరీక్ష నిర్వహిస్తున్నామని ఈ పరీక్ష రాయవలసిన వారు ఎటువంటి ఫీజు చెల్లించిన అవసరం లేకుండా ఆన్లైన్లో లాగిన్ అయి దరఖాస్తు పూర్తి చేయాలని శ్రీకాంత్ సూచించారు.

ఆన్లైన్ దరఖాస్తు పూర్తి చేయడంలో ఏమైనా సమస్యలు ఎదురైతే ఎనలాగ్ సంస్థ సహాయకులను 8494990066 నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన వారు మాత్రమే కాకుండా డిగ్రీ ప్రథమ, ద్వితీయ తృతీయ సంవత్సరాలు చదివే సివిల్స్ ఆశావాలు కూడా ఈ ఆన్‌లైన్ పరీక్ష ద్వారా లాంగ్ టర్మ్ ట్యూషన్ ఫీజులో భారీ రాయితీ పొందే అవకాశం ఉంటుందని అన్నారు.

ఈ కోచింగ్ ద్వారా కేవలం ఐఏఎస్ ,ఐపీఎస్ వంటి సివిల్ సర్వీస్ ఉద్యోగలే కాకుండా ఏపీపీఎస్సీ , టీఎస్పీఎస్సీ ,గ్రూప్ వన్, టు ,స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకింగ్ ఆర్ఆర్ బి వంటి ఉద్యోగాలు దక్కించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యే వారికి అదనంగా 10 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు చెప్పారు.

సీతారామాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ పరిధిలోని వసంతపూర్‌లో సీతారామ చంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి గురువారం గ్రామ పెద్దలతో కలిసి స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయనిర్మాణానికి వసంతపూర్ గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆలయ నిర్మాణం వల్ల ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొంది వారు సన్మార్గంలో నడిచేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో అర్చకులు గ్రామపెద్దలు రాపెల్లి సాంబయ్య, ఊరుగొండకుమార్, కత్తెరపల్లి దామోదర్, గడిదేల చంద్రమౌళి, గుండెకారి రామారావు కడిదెల మొగిలి, మాడేటి ప్రభాకర్, బొజ్జ యాదగిరి, సురేష్ పాల్గొన్నారు.


నేత్రవైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పాఠకుల సౌకర్యార్థం హనుమకొండ జిల్లా గ్రంథాల సంస్థ ఆధ్వర్యంలో శరత్ కంటి మాక్స్‌విజన్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్ అన్నారు. గురువారం ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ గ్రంథ పాఠకుల సౌకర్యార్థంముందుచూపు చర్యగా గ్రంథ పాఠకులకు ఉచితకంటి పరీక్ష చేసి, వారికి తగిన సూచనలు ఇవ్వడం జగిరిందన్నారు. ఈ సందర్భంగా శరత్ కంటిఆసుపత్రి యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సీనియర్ అసిస్టెంట్ నిఖిల్, జూనియర్ అసిస్టెంట్స్ సంతోష్ కుమార్, కుమారస్వామి, లైబ్రేరియన్ పురుషోత్తంరాజు, రికార్డ్ అసిస్టెంట్ మమత, బీఆర్ఎస్ 11వ డివిజన్ అధ్యక్షులు కందుల సుజన్‌కాంత్, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాల్లో వికాస్ మాస్టర్జీ హవా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పదవ తరగతి ఫలితాల్లో రెడ్డి కాలనీలోని వికాస్ మాస్టర్జీ పాఠశాల విద్యార్థిని శనిగరపు శృతిలయ 10/10 జీపీఏ, ఎ హెచ్.రితిక్ 9.7జీపీఏ, టి. హాసిని 9.7, మేదరి ప్రణయని 9.7 జీపీఏ, కె.సాత్విక్, కె.వర్ష 9.5 సాధించారు. వీరిని మాస్టర్జీ విద్యా సంస్థల చైర్మన్, కుడా చైర్మన్ ఎస్.సుందర్‌రాజ్ యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ వి.భరత్ కుమార్, ప్రిన్సిపాల్ రాగివాణి, ఏఒ నాగరాజు, వీర హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

సీడబ్ల్యూసీ చైర్మన్‌గా ఊర రవీందర్‌రావు



నవతెలంగాణ-నడికూడ

మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం మిషన్ వాత్సల్య లో భాగంగా బాలల సంరక్షణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో బాలల సంరక్షణ కమిటీ చైర్మన్‌గా నడికుడ గ్రామ సర్పంచ్ ఊర రవీందర్రావు, కన్వీనర్‌గా నారగాని అనిత, సభ్యులుగా విజయలక్ష్మి లను తల్లిదండ్రుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ కమిటీ మిషన్ వాత్సల్య పథకం గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తారు. గురువారం ఐదుగురు పిల్లల దరఖాస్తులను పరిశీలించి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సంపూర్ణ, కళావతి, వినోద, కమిటీసభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతులు ఆరబోసిన ధాన్యాన్ని తీసుకురావాలి



నవతెలంగాణ-దామెర

మండలంలోని ఊరుగొండలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వడ్లు మార్క్‌ఫెడ్ ఆధ్వర్యం లో మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ బొల్లు రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తేమలేని ఆరబోసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. సీఎం కేసీఆర్ రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని మద్దతు ధర ను కల్పించి కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్‌ఆలీ, సర్పంచ్ గోగుల సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ, రఘుపతిరెడ్డి, కృష్ణమూర్తి, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీలో కృష్ణకాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రతిభ



నవతెలంగాణ-మట్టెవాడ

పదవ తరగతి పరీక్ష ఫలి తాలలో వరంగల్ కృష్ణకాలనీ లోని గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులు ప్రభంజ నాన్ని సృష్టించారు. 10 జీపీఏకు 9.8 జీపీఏ సాధించి ప్రైవేట్ పాఠశా లలకు ధీటుగా సత్తాచాటారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 9.8పాయింట్లతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రితిక, సాయిశివాని, శ్రీజ, కీర్తి,వైష్ణవి, శాంతిప్రియలకు హెచ్ఎం గంప అశోక్‌కుమార్, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో పాఠశాల అధ్యాపకుల బృందం గురువారం పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కరించి అభినందించారు. రానున్నరోజుల్లో మరింత ఉత్తమ ప్రతిభ కనబరిచి జీవితంలో అగ్రస్థానానికి చేరుకోవాలని కోరుకున్నారు.

గ్రామదేవత ఆశీస్సులు ఉండాలి



నవతెలంగాణ-గూడూరు

గ్రామ ప్రజలందరికీ బొడ్రాయి గ్రామదేవత ఆశీస్సులు ఉండాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎంపీ కవిత అన్నారు. గురువారం మండలంలోని ఎర్రకుంట తండాలో బొడ్రాయి పున:ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి కవిత మాట్లాడుతూ ప్రజలందరూ గ్రామ దేవత ఆశీస్సులతో పాడి పంటలు, పశుసంపద అభివద్ధి చెందాలని, పిల్లాపాపలు సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ దేవతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కేఎస ఎన్ రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, జెడ్పి కో ఆప్షన్ మహబూబ్ బాషా, మంగీలాల్, పొన్నాల యుగంధర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-గార్ల

మండలంలోని ముల్కనూరు జీపీ బుడగజంగాల కాలనీకి చెందిన కడియం వెంకటేష్ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్సపొందగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన రూ.37,500ల సీఎంరిలీఫ్ ఫండ్‌చెక్కు ను గురువారం స్దానిక మంగపతిరావు భవనం లో సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధి దారుడు కి అందించారు.నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటేష్‌కు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం చేసిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లకు కతజ్ఞతలు తెలిపారు.చెక్కు అందజేసిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు యం.గిరిప్రసాద్, రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ కన్వీనర్ సిహెచ్. కోండల్ రావు, డివైఎఫ్ ఐ నాయకులు బి.రాజేష్,దుర్గా రావు, అశోక్ ఉన్నారు.

బీఆర్ఎస్ కుటుంబాలకు అండగా ఉంటాం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-తొర్రూరు

బీఆర్ఎస్ కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. డివిజన్ కేంద్రంలోని దుబ్బ తండాలోని 5వ వార్డు కౌన్సిలర్ ధరావత్ సునీత అత్త ధారావత్ వాలి గత కొన్నిరోజులుగా పక్షవాతంతో బాధపడుతుంది. సమాచారం తెలుసుకున్న మంత్రి దయాకర్‌రావు గురువారం ఆ కుటుంబాన్ని సందర్శించి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కుటుంబాలకు అన్ని విధాలుగా అందుబాటులోఉండి ఆదుకుంటానన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వర్తించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మండల అభివద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, నాయకులు కుర్ర శ్రీనివాస్, రాయిశెట్టి వెంకన్న, భూక్య శ్రీనివాస్, బాలునాయక్, శశికుమార్, ఉపాధ్యాయులు కిషన్‌నాయక్, నెహ్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ల హక్కులు పరిరక్షించండి

పేదల కాలనీలకు అధిక నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ హక్కుల పరిరక్షించాలని విలీన గ్రామాలు శివారు కాలనీ అభివద్ధికి అధిక నిధులు కేటాయించాలని సిపిఎం మున్సిపల్ లీడర్ సువర్ణపు సోమయ్య, సిపిఐ మున్సిపల్ ఫ్లో లీడర్ టిఆర్ఎస్ కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ కోరారు. గురువారం మానుకోటలో ఎంపీ మాలోత్ కవితను ఎంపీ క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహబూబాబబాద్ మున్సిపాలిటీకి కేసీఆర్ మంజూరి చేసిన ఎల్డీఎఫ్ నిధులు రూ.50 కోట్లలో భాగంగా వార్డుల అభివృద్ధి పనులు - నిధులు ప్రతి వార్డుకు రూ.1 కోటి కేటాయించాలని, విలీన గ్రామాల, శివారు కాలనీల వార్డులకు అదనంగానిధులు కేటాయించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల క్షేమాలను పరిరక్షిస్తున్న కౌన్సిలర్లను శ్రమను గుర్తించాలని కోరారు కౌన్సిలర్లను చిన్నచూపు చూసి అవమానించే విధంగా కొంత మంది ప్రజాప్రతినిధులు అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మానుకోట పట్టణ అభివృద్ధి కోసం ప్రతినిత్యం పాటుపడుతున్న కౌన్సిలర్ల సలహాలు, సూచనలు గౌరవించేలా అధికార యంత్రాంగం ఆదేశించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు పోతురాజు బుజ్జి వెంకన్న, అరేంపుల విజయమ్మ, బాణోత్ హరిసింగ్ సిపిఎం కౌన్సిలం, బాణోత్ పద్మ సీతారాం సిపిఐ కౌన్సిలర్ నీరజ, ధర్మన్న కాంగ్రెస్ కౌన్సిలర్లు కోడి నాగలక్ష్మి శ్రీనివాస్ భూక్య సునీత, రవి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీని వాసు పాల్గొన్నారు.

పశుమిత్రలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిఐటియు అనుబంధ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి డిమాండ్ చేశారు గురువారం మహ బూబాబాద్ పశుమిత్రల సంఘం (సిఐటియు) జిల్లా కమిటీ సమావేశం కొత్త రజిని అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పశుమిత్ర వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి మాట్లాడుతూ పశుమిత్రలకు గుర్తింపు కార్డులు, యూనిఫాం, మెడికల్ కిట్, ఇవ్వాలని కోరారు. కనీస వేతనంకోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. మహబూబాబాద్ సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ పశుమిత్రల గుర్తింపు కార్డుల కోసం, మెడికల్ కిట్ కోసం, పశుమిత్రలకు టిఎలు ఇప్పించుటకోసం, యూనిఫాం కోసం ఈనెల 17 నాడు మహబూబాబాద్ జిల్లా ఆఫీసు ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శారద, కోశాధికారి ఝాన్సీ, కమిటీ సభ్యులు సమత, కవిత, ఉమారాణి, జ్యోతి, సుజాత , సీత, ప్రమీల, స్వరూప, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

సీఎంకప్ క్రీడా పోటీల ఎంపిక

నవతెలంగాణ-చిన్నగూడూరు

యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను సారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో 15,16,17 తేదీల్లో సీఎంకప్ క్రీడాపోటీలు హాకీ, టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, వివిధ క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ఆసక్తిగల క్రీడాకారులు తమ పేర్లను చిన్నగూడూరు, జయ్యారం హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులు సర్పంచ్ మల్లయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ఎంపీడీవో శ్యాంసుందర్, ఎమ్మార్వో రామకష్ణ వరప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రహమాన్, కానిస్టేబుల్ మంగ్య నాయక్, పీఈటీలు శ్రీనివాస్, పుష్పలీల ఉన్నారు.

గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

నవతెలంగాణ-గూడూరు

గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని ఎర్రకుంటతండా గ్రామస్తులు బొడ్రాయి ప్రతిష్టించగా ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న, సర్పంచ్ గుగులోతు రాజశేఖర్, మరి మిట్ట సర్పంచ్ సునీత బాపుసింగ్, వెంకటేష్, వీరన్న, కిషన్, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

నవతెలంగాణ-గూడూరు

25 రోజులుగా నిరవధిక సమ్మె చేపట్టిన వివోఏ ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమస్యలను నెరవేర్చాలని ఉదయశ్రీ మండల సమైక్య అధ్యక్షురాలు కొట్టెం సునీత, వివోఏల యూనియన్ జిల్లా కన్వీనర్ చింత మౌనికలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉదయ్ శ్రీ మండల సమైక్య ఆఫీస్ లోని ఇంచార్జ్ ననబాల కుమారస్వామికి వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘంలో ఉన్న సభ్యురాలికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంతోపాటు శ్రీనిధి, బ్యాంకు పావలా వడ్డీలు తక్షణమే సంఘానికి జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏ ల మండల అధ్యక్షురాలు దారం శ్రీలత, కార్యదర్శి ననబాల పురుషోత్తం, కోశాధికారి మల్లెబోయిన శ్రీలత, భారతి, విజయలక్ష్మి, పద్మ, సునీత, రాములు, యాకయ్యలు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ కోరం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని సంతులాల్ పోడు తండాకు చెందిన దబ్బ వెంకటేశ్వర్లు-కోటమ్మ దంపతుల కుమారుని వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య హాజరై నూతన వస్త్రాలు అందజేసి రాజ్ కుమార్-పూజిత దంపతులను ఆశీర్వదించారు. గొల్లగూడెం గ్రామానికి చెందిన హరికష్ణా రెడ్డి మనవడి 21వ రోజు వేడుకకు హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పోలే బోయిన వెంకటేశ్వర్లు, నాయకులు రాసమళ్ల నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, పెద్దినెని వెంకటేశ్వర్లు, తొట్టి అశోక్, కేతమల్లు, బొడా నగేష్, తాటి బిక్షం, బోడా మంగీలాల్ నాయక్, రావూరి సతీష్, శేఖర్, క్రాంతి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

లాభాల కోసమే పనిచేయవద్దు

ధాన్యాన్ని తరలించకపోతే సెంటర్‌పై చర్యలు

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని మ్యాచులు చూసి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి లారీల్లో తరలించాలని పీఏసీఎస్ సెంటర్ నిర్వాహకులను జిల్లా కలెక్టర్ శశాంక్ ఆదేశించారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ వరి ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్ నిర్వహకులు కేవలం లాభాలకోసమే చూస్తున్న తప్ప రైతుల కోసం ఆలోచించడం లేదని రైతులకు కావలసిన వస్తువులు ఏర్పాటు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ట్రాక్టర్ ఫ్యాన్లు ఏర్పాటు చేసి రైతుల తూర్పాల పట్టేందుకు నిర్వాహకులు సహకరించాలన్నారు. అంతే కాకుండా వర్షాలకు ధాన్యం తడవకుండా సెంటర్ వద్ద వడ్లపై కప్పే పట్టాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ ఎండలు విపరీతంగా కొడుతున్న క్రమంలో రైతులకు నీరు కూడా అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులను పట్టించుకోకుండా కేవలం వాళ్ళ లాభాల కోసం అర్రిస్తున్నట్లు పడుతుందని అలా చేస్తే సెంటర్లో క్యాన్సల్ చేసి ఐకెపి వాళ్లకు అప్పగిస్తామన్నారు. కనీసం రైతులు ధాన్యాన్ని తూర్పాల పట్టడానికి కనీస ఏర్పాటు ఎందుకు చేయట్లేదని నిర్వాహకులపై మండిపడ్డారు వర్షాలు పడి రైతు ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు తెలుపుతున్నందున రోజు మినిమం 10 మంది రైతుల కాంటాలు పెట్టి వెంటనే లారీల్లో ట్రాక్టర్లు మిల్లులకు సప్లై చేయించే బాధ్యత మీది అని అన్నారు. మీరు ట్రాక్టర్లు, లారీలో తెప్పించి పంపిస్తే అక్కడ దిగుమతి ఏమైనా ఇబ్బంది అయితే మేము మాట్లాడతామన్నారు.

అనంతరం మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. మొక్కజొన్నను మరకలేకుండా ఉన్నట్లయితే వెంటనే దిగి మద్య అవుతాయని మీరు కూడా వీటిని తూర్పాల పట్టాలని అన్నారు. పిఎసిఎస్ కొనుగోలు కేంద్రం వారు మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వేరే వేరే వ్యక్తులను ఏర్పాటు చేయాలని తెలిపారు రెండింటిని కలిపి ఒకటే పెట్టడం వల్ల వారికి చూసుకోవడంలో సాధ్యం కావడం లేదన్నారు. అలాచేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కేవలం లాభాల కోసం అర్రిస్తున్నారు తప్ప తొందరగా కాంటాలు పెట్టి పంపడం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇలా చేసినట్లయితే కొనుగోలు కేంద్రాన్ని రద్దుచేస్తామన్నారు. ఈసెంటర్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా మీరే బాధ్యత వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవినవీన్‌రావు, సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి డిసిఓ కుర్షిదు, తహశీల్దార్ యోగేశ్వర రావు, ఎంపీడీవో శేషాద్రి, ఏవో రవీందర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా చేస్తే సహించం

50 కేజీల గంజాయి, రెండుకార్లు స్వాధీనం, ముగ్గురు అరెస్ట్

మహబూబాద్ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవర్

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ నిషేధిత ఎండు గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి రెండు కార్లు 150 కేజీల రెండు గంజాయి స్వాధీన పరచుకున్నామని అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారైనా సహించేది లేదని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ హెచ్చరించారు. నలుగురు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో తొర్రూరు సీఐ సత్యనారాయణ నెల్లికుదురు ఎస్సై ఆధ్వర్యంలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు కార్లు తీసుకొని 150 కిలోల ఎండు గంజాయిని అక్రమ రవాణాకి ఉపయోగించిన రెండు కార్లు సీజ్ చేసి ముగ్గురిని అరెస్ట్‌చేసినట్లు అరెస్ట్. నెల్లికుదురు పోలీసులు ఎస్సై క్రాంతి కిరణ్ చేసినట్లు తెలిపారు.

ఎస్పీ అభినందన

పోలీసుల వత్తి లో భాగంగా ఎంత కష్టపడి పెద్ద మొత్తంలో అక్రమ వ్యాపారం చేస్తున్న వారిని అడ్డుకట్ట వేసేందుకు కృషి చేస్తున్న ఎస్ఐ క్రాంతి కిరణ్



వారి తోటి సిబ్బంది కానిస్టేబుల్ అభినందిస్తూ వారికి రివార్డ్స్ కూడా బహుకరించినట్లు తెలిపారు మంచి కార్యక్రమాన్ని ధైర్య సాహసంతో ముందుకు తీసుకెళ్లి పట్టుకున్నందుకు సర్కిల్ పోలీసుల లో నెల్లికుదురు పోలీసులు ఒక టీంగా ఏర్పడి అక్రమ వ్యాపారులకు అడ్డుకట్ట వేసేందుకు ముందుకు రావడం పట్ల ఆ పోలీసులను బేస్ ఇలా ఉండాలి పోలీసులు అని ఎస్ పి శరత్ చంద్ర పవర్ ప్రకటించారు ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ సోమలింగం వెంకన్న శంకరయ్య యాకస్వామి యాకన్న పోలీస్ సిబ్బంది ఉన్నారు

అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపిక

చోటో ఖాన్ కరాటే అకాడమీ కరాటే మాస్టర్ శ్రీధర్



నవతెలంగాణ-తొర్రూరు

పట్టణంలోని శ్రీధర్ షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన గాదగాని శివతేజ, దర్శ్ గోయల్, మంగళపల్లి హరిప్రియలు తాజాగా ముంబై, బెంగళూరు, గోవా ప్రాంతాల్లో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులు అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారని కరాటే మాస్టర్ శ్రీధర్ గురువారం తెలిపారు. జాతీయస్థాయిలో సత్తా చాటిన ముగ్గురు విద్యార్థులు థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికయ్యారు. గురువారం డివిజన్ కేంద్రంలోని యతి రాజారావు పార్కులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను సత్కరించారు. విద్యార్థులకు శిక్షణను అందించిన కరాటే మాస్టర్ సోమ శ్రీధర్ ను అభినందించారు.అంతర్జాతీయ పోటీలకు విద్యార్థులు వెళ్లేందుకు వాకర్స్ అసోసియేషన్ తరపున ఆర్థిక చేయూత అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వింజమూరి సుధాకర్ మాట్లాడుతూ ఆత్మరక్షణ, స్వీయ రక్షణకు కరాటే విద్య దోహదపడుతుందని తెలిపారు. ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలోవాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి రాయిశెట్టి వెంకన్న , కోశాధికారి నాగిరెడ్డి, గౌరవ సలహాదారులు వల్లపు మహేష్, యాకూబ్ రెడ్డి , ఉపాధ్యక్షులు మోడం సోమనర్సయ్య, గణపురం రామకష్ణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాలాజీ, సోమ రాములు, సురేష్ , మహేష్ , నిమ్మల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-తొర్రూరు

విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ తొర్రూర్ శాఖల ఆధ్వర్యంలో ఈనెల 14న నిర్వహించబోతున్న వీర హనుమాన్ శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై గంగ్రాతిసతీష్ అన్నారు. గురువారం ఆయన స్థానిక విశ్రాంతి భవనంలో ప్రచార రథాన్ని ప్రారంభించారు. ప్రశాంత వాతావరణంలో హనుమాన్ శోభాయాత్రను నిర్వహించుకోవాలని, ఎలాంటి ఘర్షణలకు తావియ్యకుండా జరుపుకోవాలని, భక్తులకు అసౌకర్యం కలగకుం డా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శోభాయాత్ర కన్వీనర్ కొలుపుల శంకర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కష్ణమోహన్, మండల అధ్యక్షులు విజయభాస్కర్, నాయకులు శివకుమార్, చలవాది సత్యనారా యణ, కో-కన్వీనర్లు ప్రదీప్‌రెడ్డి, ఇమ్మడి రాంబాబు, కష్ణ ప్రసాద్, సంతోష్, పులేందర్, సతీష్, కెఎస్ గౌడ్, నీలేష్, సాయి ముఖేష్, మెండిస్, సాయి నిఖిల్, వెంకన్న, దిలీప్, డాక్టర్ రామారావు, ఆమంచి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన రైతు చేబిలి వెంకన్న గత రెండురోజుల క్రితం పిడుగుపాటుకు గురై మతిచెందగా గురువారం వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీచైర్మన్ కోరం కనకయ్య పరామర్శించి, ప్రమాద వివరాలు అడిగి తెలుసుకుని, ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యాక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు పోలెబోయిన వెంకటేశ్వర్లు, రాసమళ్ళ నాగేశ్వరరావు,తొట్టి అశోక్, కేతమల్లు, పగడాల శ్రీనివాస్, తాటి బిక్షం, బోడా మంగీలాల్ నాయక్, రావూరి సతీష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

మహబూబాబాద్ : ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో సమ్మర్‌క్యాంపులో గురువారం విద్యార్థులకు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు సంక బద్రినారాయణ స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేస వి సెలవు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యాభ్యసించాలని కోరారు.ఈ కార్య క్రమంలో కేదాశ వాసుదేవ్, వెంకటేశ్వరరావు, చామలనాయక ప్రవీణ్ సునీత పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే యువతకు పెద్దపీట

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే యువతకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి అన్నారు. ఇటీవల హైదరాబాదులో ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం మరియు నెలకు రూ. 25000 గౌరవ పెన్షన్, తొలి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ, నిరుద్యోగులకు రూ .4 వేల భతి, నిరుద్యోగుల కోసం 7 జోన్ల ఎంప్లాయిమెంట్ మార్పిడి, ప్రైవేట్ కంపెనీలలో తెలంగాణ యువతకు 75 శాతం రిజర్వేషన్, బాసర ఐఐఐటి తరహాలో మరో నాలుగు ఐఐటీల ఏర్పాటు,18 ఏళ్ల పైబడి చదువుకునే ప్రతి యువతీకి ఎలక్ట్రిక్ స్కూటర్, ఐటి యువతకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలను అందిస్తుందన్నారు. యువత కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో ఎస్టీ సేల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ నాయకులు కాందాడి అశోక్ రెడ్డి, మేకల కుమార్, కర్ర అశోక్ రెడ్డి, వెంకటాచారి, మంద నరేందర్ రెడ్డి,దీకొండ మధు, సంతోష్ రెడ్డి,యూత్ నాయకులు అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా నిరసన

నవతెలంగాణ-గార్ల

వివోఏల నెలకు 26 వేల రూపాయల వేతనాలు చెల్లించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వివోఏల సమస్యలను పరిష్కరించాలని వివోఏల అధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త సమ్మె గురువారం 25వ రోజుకు చేరుకున్న సందర్భంగా తెలంగాణ ఐకేపి ఉద్యోగుల సంఘం(సిఐటియు) అధ్వర్యంలో సియం కేసీఆర్ కు పోస్ట్ కార్డుల ద్వారా సమస్యలను తెలియపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాలలో కీలక పాత్ర పోషిస్తున్న వివోఏలకు పనికి తగిన వేతనం చెల్లించాలని, ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, అర్హులైన వారిని సిసిలుగా ప్రమోషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు.ముందుగా వివోఏలు స్థానిక నెహ్రూ సెంటర్‌లో పోస్ట్ కార్డుల ను ప్రదర్శించి స్థానిక పోస్ట్‌కార్యాలయంలో బాక్స్‌లలోకార్డులను వేశారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం నాయకులు, వివోఏలు ఉమా, వినోద, వీర లక్ష్మి, రజనీ, ఉమా, శ్రీజ, నిరోష,మాలతీ, మంగ్యి, విజయ్, సురేష్, పర్జానా, సునీ త, స్వర్ణ లత, స్వాతి, స్వప్న, లత తదితరులు ఉన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ మండపంలో ఈ నెల 12 వ తేదీన నిర్వహించడం జరుగుతుందని మండల అధ్యక్షుడు, మండల వైస్ ఎంపీపీ తాత గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట నుండి ర్యాలీగా మండల కేంద్రములోని శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ మండపంలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేస్తున్న ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ స్వాగత ర్యాలీలో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతున్నారని మండలంలోని బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ బాధ్యులు, మండల నాయకులు కార్యకర్త లు అభిమానులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎస్ఎస్‌సీ విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల లో 10/10 సాధించిన ఏకైక విద్యాసంస్థ సెయింట్ జాన్స్ హై స్కూల్ లిపాఠశాల ఫాథర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు పదవ తరగతి ఫలితాల్లో కేసముద్రం మండల కేంద్రానికి చెందిన సెయింట్ జాన్స్ హై స్కూల్ విద్యార్థులు ఎస్.రాహుల్ గౌడ్ 10/10 పాయింట్ లతో మండల ప్రధమ ర్యాంక్, చిలువేరు సర్వజిత్ సేన్ గౌడ్ 9.8/10 పాయింట్ లు సాధించి ద్వితీయ స్థానాన్ని సంపాదించారు. వీరితో పాటు ఇంకా కొంత మంది ఉత్తమ ఫలితాలు సాధించి ర్యాంకుల విజయ దుందుభి మోగించారు. ఉత్తమ ఫలితాన్ని సంపాదించిన సర్వజిత్‌ను తల్లిదండ్రులు చిలువేరు కవిత-సమ్మయ్య గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా సర్వజిత్ భవిష్యత్తు లో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ, బంగారు భవిష్యత్తు కు నాంది పలకాలని సమ్మయ్య గౌడ్ ఆకాంక్షించారు.

వీరితోపాటు పాఠశాల ఫాదర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయి ని, ఉపాధ్యాయులు సర్వజిత్‌ను అభినందించారు.

గ్రామాల అభివద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి

ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర



గ్రామాల అభివద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కషి చేస్తుందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని చిట్యాల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటాలకు సర్పంచ్ రావుల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత పాలకులు అభివద్ధిని ఏనాడు పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలోని అన్ని గ్రామాలు అభివద్ధి చెందుతున్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తుందని చెప్పారు. గ్రామాల అభివృద్ధి ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని వ్యాఖ్యానించారు. గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు, 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1.94 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయడం పట్లవారు సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు ఆవుల వసంత కొమురల్లి, రాపోలు అన్నపూర్ణ సుదర్శన్, బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు మొగులగాని హరీష్, విద్య కమిటీ చైర్మన్ పోతుగంటి శ్రీశైలం, యూత్ అధ్యక్షుడు దేశెట్టి మహేష్, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడు పోతుగంటి ప్రవీణ్, కార్యదర్శి గట్ల సాయి, మాజీ వార్డు సభ్యులు ఆవుల సోమన్న, కొయ్యేడి వీరయ్య, ఈదురు రాంచంద్రు, గౌడసంఘం అధ్యక్షుడు రాయిపెల్లి సత్యనారాయణ, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్టల వెంకటేశ్వర్లు, పులుగుజ్జా చిన్న నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏకపక్ష వైఖరి నియంత్రించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయించిన 50 కోట్ల ఎస్డిఎఫ్ నిధుల కేటాయింపు విషయంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఏకపక్ష నిర్ణయాలు సమంజసం కాదని మున్సిపల్ కౌన్సిలర్ల హక్కుల పరిరక్షించాలని సిపిఎం సిపిఐ మునిసిపల్ ఫ్లోర్ లీడర్లు సుర్ణపు సోమయ్య బి అజయ్ సారధి రెడ్డి టిఆర్ఎస్ కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ డిమాండ్ చేశారు గురువారం మహబూబాబాద్ లో మంత్రి సత్యవతి రాథోడ్ కు వినతిపత్రం సమర్పించి మాట్లాడారు మహబూబాబాద్ పట్టణంలో గత మూడు సంవత్సరాలుగా వచ్చిన 14, 15 ఆర్థిక సంఘం నిధులు పట్టణ ప్రగతి నిధులు ప్రత్యేక నిధులు ఖర్చు చేసే విషయంలో వివిధ మార్గదర్శకాలు ఉన్నందున పూర్తిస్థాయిలో అభివద్ధి జరగలేదని అన్నారు వార్డులలో మౌలిక సదుపాయాలు అయిన రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం నామమాత్రంగానే జరిగిందని అన్నారు కరోనా సన్నిష్ట కాలం పట్టణ ప్రగతి నిధుల మార్గదర్శకాలు నేపథ్యంలో పలుమార్లు మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో రాజకీయాల కతీతంగా మూకుమ్మడిగా కౌన్సిలర్లు అందరూ కలెక్టర్ అడిషనల్ కలెక్టర్లకు వివరించడం జరిగిందని అన్నారు అలాగే ఎమ్మెల్యే ఎమ్మెల్సీల దష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అన్నారు ఇటీవల జరిగిన 20 22-23 బడ్జెట్ సమావేశంలో ఈ అంశాన్ని కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ దష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని తెలిపారు ఈ విషయంలో ప్రతి వార్డు అభివద్ధి కోసం కోటి రూపాయలు కేటాయించాలని ఎమ్మెల్యే ఎమ్మెల్సీల సమక్షంలో విన్నవించడం జరిగిందని అన్నారు.

అదే సమావేశంలో 50 లక్షలు కేటాయించవలసిందిగా నిర్ణయించడం జరిగిందని అన్నారు ప్రతి వార్డు కేటాయించిన 50 లక్షల రూపాయలు నిధులలో పనుల ఎంపిక విషయంలో ఎమ్మెల్యే భాను శంకర్ నాయక్ స్థానిక కౌన్సిలర్లను పట్టించుకోకుండా వారి హక్కులను అవకాశాలను ప్రోటాకాలను సైతం విస్మరించి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని అన్నారు కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా వార్డులలో పర్యటిస్తున్నారని వార్డుకు సంబంధం లేని వ్యక్తులతో పనులు ఎంపిక చేస్తున్నారని ప్రజా ప్రయోజన పనులు విస్మరిస్తున్నారని అన్నారు గత మూడేళ్లుగా వార్డులలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమాధానం చెబుతూ వచ్చిన కౌన్సిలర్లు ఎమ్మెల్యే ఏకపక్ష వైఖరి చైర్పర్సన్ కమిషనర్ అధికారులు తీరుతో విస్కీ వేసానిపోయి మనస్థాపానికి గురయ్యారని అన్నారు ఈ అన్ని విషయాలపై చర్చించి సమగ్ర పరిశీలన విచారణ జరిపి కౌన్సిలర్లకు తగిన న్యాయం చేయాలని కోరారు. సీఎం కేటాయించిన ఎస్డీఎఫ్ నిధులు నిర్ణయ ప్రక్రియ కౌన్సిలర్లను పరిగణలోకి. తీసుకోవాలని కోరారు.

ప్రతి వార్డుకు కోటి రూపాయలు కేటాయించాలని విలీన గ్రామాల్లో శివారు కాలనీల వార్డులకు అదనపు నిధులు కేటాయించాలని కోరారు ప్రతి వార్డులలో స్థానిక కౌన్సిలర్లకు అభివద్ధి నిధులు పనుల ఎంపిక అప్పగించాలని కోరారు మున్సిపల్ చైర్‌పర్సన్ కమిషనర్లు ఇతర సంబంధిత అధికారులు ఈ వ్యవహారంలో వ్యవహరిస్తున్న తీరు నియంత్రించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఎం కౌన్సిలర్ బానోతు పద్మ సీతారాం సిపిఐ కౌన్సిలర్ నీరజారెడ్డి, ధర్మన్న , కాంగ్రెస్ కౌన్సిలర్లు భూక్య శ్రీను, పోతురాజు రాజు, తాళ్లపల్లి జగన్, సునీత రవికుమార్, కోడి నాగలక్ష్మి శ్రీనివాస్, టిఆర్ఎస్ కౌన్సిలర్లు భానోత్ హరిసింగ్ ఆరెంపుల విజయమ్మ దండే బోయిన బుజ్జి వెంకన్న కో ఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీను పాల్గొన్నారు

అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దు

నవతెలంగాణ-గార్ల

మండలంలోని మర్రిగూడెం గ్రామంలోని శ్రీ వేట వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు మరియు దేవస్థాన కార్యనిర్వహణ అధికారులకు తెలియకుండా దేవస్థానం నందు ఎలాంటి నిర్మాణాలు చేయకూడని ఎండోమెంటు అధికారిణి నందనం కవితా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా చేపట్టే నిర్మాణాలకు దేవస్థానమునకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. దేవస్థానం నందు భక్తులు ఏమైనా నిర్మాణములు చేపట్టాల్సి ఉంటే సదరు దేవస్థాన కార్యా నిర్వహణ అధికారి ని సంప్రదించాలని అనుమతి పొందాలని లేని యెడల దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతము దేవస్థానము నకు ధర్మకర్త మండలి సభ్యుల పదవీ కాలం ముగిసిందని పాలక సభ్యులు ఎవరూ లేరని భక్తులు గమనించాలని సూచించారు. ఇప్పటి వరకు దేవాలయ ప్రాంగణంలో జరిపిన నిర్మాణాలకు దాతలు ఇచ్చిన విరాళాల వివరాలు, ఖర్చుల వివరాలు ఎండోమెంటు అధికారులకు తెలియ పరచాలని ఆదేశించారు. దేవస్థానం ప్రాంగణంలో ఉన్న క్రీడ మైదానంలో అనుమతులు లేకుండా ఎలాంటి క్రీడ లు నిర్వహించ వద్దని స్పష్టం చేశారు.

వీవోఏల వినూత్న నిరసన

నవతెలంగాణ-గార్ల

వివోఏల నెలకు 26 వేల రూపాయల వేతనాలు చెల్లించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వివోఏల సమస్యలను పరిష్కరించాలని వివోఏల అధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త సమ్మె గురువారం 25వ రోజుకు చేరుకున్న సందర్భంగా తెలంగాణ ఐకేపి ఉద్యోగుల సంఘం(సిఐటియు) అధ్వర్యంలో సియం కేసీఆర్ కు పోస్ట్ కార్డుల ద్వారా సమస్యలను తెలియపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాలలో కీలక పాత్ర పోషిస్తున్న వివోఏలకు పనికి తగిన వేతనం చెల్లించాలని, ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, అర్హులైన వారిని సిసి లు గా ప్రమోషన్ లు కల్పించాలని డిమాండ్ చేశారు.ముందుగా వివోఏలు స్థానిక నెహ్రూ సెంటర్ లో పోస్ట్ కార్డులను ప్రదర్శించి స్థానిక పోస్ట్ కార్యాలయంలో బాక్స్ లలో కార్డులను వేశారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం నాయకులు, వివోఏలు ఉమా, వినోద, వీరలక్ష్మి, రజనీ, ఉమా, శ్రీజ, నిరోష,మాలతీ, మంగ్యి, విజయ్, సురేష్, పర్జానా, సునీత, స్వర్ణ లత, స్వాతి,స్వప్న, లత తదితరులు ఉన్నారు.

13న తోట భిక్షం వర్ధంతి సభ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లో ఈనెల 13వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు, సీపీఎం సీనియర్ నాయకులు తోట భిక్షం రెండవ వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు తెలిపారు . ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ వద్ద స్థూపావిష్కరణ అనంతరం సభ ఉంటుందని తెలిపారు. ఈ సభలో సిఐటియు, సిపిఎం నాయకులు ముఖ్యఅతిథిలుగా పాల్గొంటారని, కావున సిపిఎం, సిఐటియు శ్రేణులు, బిక్షంఅభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వర్ధంతి సభను జయప్రదం చేయాల్సిందిగా కోరారు.





పదవ తరగతి ఫలితాలలో టీఎస్ఆర్ఎస్ అద్భుత విజయం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట శివారు తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయం విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో అద్భుత విజయాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన 82 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 80 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా ఇద్దరు ఈ గ్రేడు సాధించినట్లు తెలిపారు. మొత్తం 97.56 ఉత్తీర్ణత శాతం నమోదైనట్లు తెలిపారు. వీరిలో ఇద్దరు ఏ1 గ్రేడు, 38 మంది ఏ2 గ్రేడు, 31 మంది బి1 గ్రేడు, 9 మంది బి2 గ్రేడు, ఇద్దరు ఇ గ్రేడు, సాధించగా బి.శిరిష, పి.హిసిని 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కీర్తిరెడ్డి

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామానికి చెందిన లోకలబోయిన కుమారస్వామి కూతురు భవాని వివాహం హరికృష్ణతో ఎస్‌వీకేకే ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి సందర్శించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట నాయకులు ఉప్పు రాజు,నరహరిశెట్టి రామకృష్ణ, కానుగుల నాగరాజు, బాసాని విద్యాసాగర్, కడారి చంద్రమౌళి, ఎర్ర రాకేష్‌రెడ్డి, సుమన్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ మాజీ ఎంపిటిసి కారుపోతుల సుధాకర్ గురువారం మృతి చెందగా ఎంపీపీ కమల పంతులునాయక్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్‌గౌడ్, గ్రామ పెద్దలు, నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

మజీద్‌కు ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-సంగెం



మండలంలోని పల్లరు గూడ గ్రామంలో జమ్‌జమ్ మజీద్ కమిటీకి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రహరి గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఎంపీపీ కందగట్ల కళావతి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డిలు అన్నారు. గురువారం రూ.9.90 లక్షల వ్యయంతో ఈద్గా, ఖబరస్థాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా అందరినీ అభివృద్ధి పథంలో నడిపించడంలో ఎమ్మెల్యే ముందుం టారని అన్నారు. ఈ కార్యక్ర మంలో రైతుబంధు మండల కన్వీనర్ కందగట్ల నరహరి, సర్పంచ్ కక్కెర్ల కుమార స్వామి, ఎంపిటిసి గుగులోతు వీరమ్మ, మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం, ఉప స ర్పంచ్ కోడూరిరఘు,మాజీ సర్పంచులు తీటి మోహన్,ఎల్లస్వామి,మైనార్టీ మండ ల కో-ఆప్షన్ సభ్యులు మన్సూర్‌ఆలీ, గ్రామపార్టీ అధ్యక్షులు ఎండి.మహిమొద్దిన్, వార్డుమెంబర్లు, మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి.జియ,ఉపాధ్యక్షులు యండి అక్రం, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీకి పార్థివదేహం అప్పగింత

నవతెలంగాణ-మట్టెవాడ

హనుమకొండ ప్రశాంత్ నగర్ సహదయ వద్ధాశ్రమం వాసి జగదాంబ 85 మరణించగా, నిర్వాహకులు చోటు, యాకోబు సమాజ హితం కోరి కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్ అనాటమీ విభాగానికి పార్థివదేహాన్ని దానం చేయుటకు అంగీకరించి"" తెలంగాణ నేత్ర అవయవ శరీర ధాతల అసోసియేషన్ వరంగల్ అర్బన్ వరంగల్ సమాచారం ఇవ్వగా ,అంబులెన్స్ లో పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ ఆదేశాలతో అనాటమీ ప్రొఫెసర్ డాక్టర్ పద్మజ హెచ్‌ఓడి యాదగిరి పార్థివ దేహాన్ని అనాటమి విభాగానికి తరలించారు. పార్థివ దేహాన్ని స్వీకరిస్తూ ఈ దేహ దానముతో ఎంబిబిఎస్ విద్యార్థులకు ప్రయోగశాలలో మానవ శరీరాన్ని పూర్తిగా అధ్యయనం చేయవచ్చని, శాస్త్ర పరిశోధనకు కూడా ఉపయోగపడుతుందని వైద్య విద్యార్థులకు వైద్య పాఠ్యగ్రంధంగా పనికి పనిచేస్తుందని అనాటమీ ప్రొఫెసర్ అన్నారు. మరణానంతరం నేత్ర శరీర దానాలు చేసే కుటుంబ సభ్యులు, 879054806, 9703738699 నంబర్లను సంప్రదించవలసిందిగా ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కొండ్రెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, రాజమౌళి, శంకర్‌రావు యాదవ్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, అనంతుల కేదారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రసూన, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్రవంతి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌కే పరిమితమా?

అసలు పనిపై నిర్లక్ష్యం కొసరు పనిపై మమకారం



నవతెలంగాణ-హనుమకొండ

రహదారులపై ట్రాఫిక్ ను నియంత్రించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలను కాపాడాలని, రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే ట్రాఫిక్ క్లియర్ చేయాలని ప్రభుత్వం ట్రాఫిక్ పోలీసులను నియమించింది వారు ఎండలో డ్యూటీలు చేస్తున్నారని 30 శాతం అదనంగా వేతనమిస్తున్నారు కానీ ప్రస్తుతం ట్రాఫిక్ పోలీసులు అసలు పనిని పక్కకు పెట్టి ఉదయం నుండి రాత్రి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేస్తూ ,హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని వెనుక నుండి ఫోటోలు కొట్టి వాహనదారులకు తెలవకుండానే ఇంటికి చాలాన్లు పంపిస్తున్నారు ఇక ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాల్లోనే వాహనదారులను ఆపి ఇష్టం వచ్చినట్లు తనిఖీలు చేస్తూ వేలకు వేలు వాహనదారుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తుండడంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ గగ్గోలు పడుతున్నారు. వరంగల్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ఒక ఏసిపి, ముగ్గురు సీఐలు, 12 మంది మంది ఎస్ఐల తో పాటు దాదాపు 200 కు పైగా మంది కానిస్టేబుల్లు పనిచేస్తున్నారు. అయితే వీరంతా ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రించవలసిన పోలీసులు అధికారిక లెక్కల ప్రకారం గత నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 437 నమోదు చేశారు.

గత నెలలో వివిధ రకాల కేసుల ద్వారా కాజీపేట ట్రాఫిక్ పోలీసులు 48 లక్షలు, హన్మకొండ పోలీసులు 37 లక్షలు, వరంగల్ పోలీసులు 43 లక్షల రూపాయలు పెనాల్టీ వేసారంటే సంవత్సర కాలంలో ఎన్ని కోట్ల రూపాయలు పెనాల్టీలు వేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు . ప్రధానంగా ట్రాఫిక్ పోలీసులు నగరంలోని ప్రధాన బార్ అండ్ రెస్టారెంట్ ప్రాంతాల్లోనే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేస్తుండడంతో మందుబాబులు బార్ అండ్ రెస్టారెంట్లకు పోవాలంటేనే జడుసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం డ్రంక్అండ్ డ్రైవ్ లో దొరికిన వాహనాన్ని సీల్ చేయకుండా ఒరిజినల్ ఆర్సి కానీ ఏదైనా ఒరిజినల్ పత్రాన్ని తీసుకొని వాహదారుడికి బండి అప్పగించాలి కాని ట్రాఫిక్ పోలీసులు బలవంతంగా వాహనాలు సీల్ చేసి బస్టాండ్ లో, రైల్వే స్టేషన్లో పెడుతున్నారు దీంతో ఎన్ని రోజులు ఉంటే అన్ని రోజులకు వాహనాలకు కిరాయి చెల్లించాల్సిందే ఇటు కోర్టులో వేలకు వేలు పెనాల్టీలు కడుతూ అటు వాహనాలకు కూడా డబ్బులు చెల్లిస్తూ వాహనదారులు తీవ్రంగా నష్టపోతున్నారు.

తాగిన వారు అలా ఇబ్బంది పడుతుంటే తాగని వారు నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రించే పోలీసులు లేకపోవడంతో ట్రాఫిక్ లో ఇరుక్కుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా నగరంలోని ప్రధాన జంక్షన్ లలో ట్రాఫిక్ పోలీసులు విధిగా డ్యూటీలు చేసి ట్రాఫిక్ ను నియంత్రించాలని నగరవాసులు వేడుకుంటున్నారు.



అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయండి : మేయర్



నవతెలంగాణ-వరంగల్

జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో తాగునీటి నీటి సరఫరా, అభివృద్ధి పనుల పురోగతి డివిజన్ల వారిగా అధికారులతో కూలంకషంగా సమీక్షించి త్వరిత గతిన చేయుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహా నగరంలో పట్టణ ప్రగతి, జనరల్ ఫండ్, సీఎంఏ,ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్, తదితర పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు టెండర్ అయిన పనులను తక్షణమే ప్రారంభించాలని, ఇంకను మిగిలిన వాటికి వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టు పూర్తయి ఇంకను చేయని పనుల టెండర్ ను, రద్దు జాప్యం జరుగకుండా వెంటనే తిరిగిటెండర్ పిలవాలని సూచించారు. నగరవ్యాప్తంగా తాగు నీటి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా ఎప్పటికప్పుడు లీకేజీ లను అరికట్టుతూ నిత్యం అన్ని ప్రాంతాల్లోని గృహాలకుచేరేవిధంగా ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కమిషనర్ ఇంచార్జ్ అనిస్‌ఉర్‌రషీద్, ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, కృష్ణరావు,ఈఈలు శ్రీనివాసరావు, రాజయ్య, సంజయ్ కుమార్, డీఈలు రవికుమార్, సంతోష్ బాబు, రవి కిరణ్, సారంగం పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న మద్యం మాఫియా

మద్యం షాపులో సిండి కేటు హవా
ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు అమ్మకాలు
మద్యం ప్రియుల జేబులకు చిల్లు
అధికారులకు మామూలే ...



నవతెలంగాణ-చెన్నారావుపేట

మద్యపానం ఆరోగ్యానికి హానికరం అంటూనే ప్రభుత్వాలు మద్యాన్ని లైసెన్స్ ఇచ్చి మరిఅందిస్తూ ప్రజల చేత తాగిస్తున్నాయి , ఇప్పటికీ ప్రభుత్వం వివిధ మద్యం బ్రాండ్ల ధరలను పెంచి సామాన్యుడి నటించింది దీనికి తోడు అధికారుల కనుసన్నలోనే మద్యం దుకాణాలు సిండికేట్ గా ఏర్పడి ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తూ సామాన్యుడి, పేదవాడి జీవితాలలో మద్యం చిచ్చు పెడుతున్నారు. రెక్కల కష్టార్జితము మద్యం వ్యాపారులకి దారపోస్తున్నారు. కుటుంబాలు అప్పులపాలు అనారోగ్యంతో ఆస్పత్రుల పాలవుతున్నాయి, మండలంలోని చెన్నారావుపేట శ్రీనివాస, పార్కులేను ఉప్పరపల్లిలో ఆదర్శ వైన్సులు షాపులు అన్ని కలిసి సిండికేట్‌గా ఏర్పడి అధికధరలకు మద్యం అమ్ముతున్న విషయం అధికారులకు తెలియనిది కాదు. ఈ షాపులలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని విషయం బాధితులు టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసిన ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ కూడా ఎలాంటి చర్యలు లేవని పలువురు పేర్కొంటున్నారు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మద్యం షాపులు ఒకటి హెూల్‌సేల్ మరో రెండు రిటైల్ పేరుతో నిర్వహిస్తున్నారన్న ప్రచారం ఉంది హెూల్ సేఫ్ షాప్ ద్వారా బెల్ట్ షాపులకి మద్యం ఎక్కువ ధరలకి విక్రయిస్తారు బెల్ షాప్ నిర్వాహకులు అంతకుమించి ఎక్కువధరకు మద్యం విక్రయిస్తూ పేదవాడి కష్టాన్ని దోచుకుంటున్నారు. మద్యంషాపులోనే ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకి విక్రయాలు చేస్తున్నారంటే ఇక బెల్టుషాపులో ఎలా నిర్వహిస్తారో ఊహించవచ్చు

నిబంధనలు బే ఖాతార్

మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా సిట్టింగ్ ఓపెన్ ప్లేస్‌లలో బహిరంగ ప్రదేశాలను నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం పర్మినెంట్ రూమ్‌లో సౌకర్యం ఉన్నవారు కేవలం పరిధిలోనే సిట్టింగ్ కి అనుమతివ్వాలి, కానీ ఒక షాపుల్లో బహిరంగంగా సుమారు అరేకారం విస్తీర్ణంలో సాపతి బండ కుర్చీలు వేసిసిట్టింగు ఆరెంజ్‌చేసి సకల సదుపాయాలు అందిస్తూ మద్యం ప్రియులని దోచుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకి కాకుండా బ్రాండ్ ను బట్టి అధిక ధరలను స్టిక్కరింగ్ చేస్తూ అమ్మేస్తున్నారు.



అన్ని బ్రాండ్లు దొరకవు

వాస్తవానికి అన్ని బీరు వైన్స్ లకి సంబంధించిన అన్ని రకాల బ్రాండ్లు వినియోగదారులకు అందుబాటులో ఉంచాలి. కానీ మద్యం మాత్రమే అందుబాటులో ఉంటాయి. వినియోగదారుడికి ఫలానా బ్రాండ్, బీరు కావాలంటే మద్య షాపుల్లో ఉండదు కానీ ఆషాపు నుండే సరఫరా జరిగే బెల్ట్ షాపుల్లో మాత్రం అందుబాటులో ఉంటాయి, ఇదంతా ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియనిది కానే కాదు నగ్న సత్యం రాజకీయ పలుకుబడితో కొందరుమామూలు పడేసి మరికొందరు ఇష్టానుసారంగా అధికధరలకు మద్యంవిక్రయాలు జరుపుతూ సామాన్యులను అప్పుల పాలు చేస్తున్నారు

మామూళ్ల మత్తు దిగేనా

ఇప్పటిదాకా ఎన్నో రకాల ఫిర్యాదులు వెళ్లినప్పటికీ ఆ అధికారి చర్యలను దాటవేస్తూ మద్యం వ్యాపారులకి అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు మద్యంవ్యాపారులపై చర్యలు తీసుకుంటారో లేదో ఆ పైస్థాయి అధికారులు సదరు అధికారి అలసత్వానికి కారణాన్ని వెలికి తీసి అధికారిపై చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి మద్యం కోసం ఒళ్ళు గుల్ల చేసుకుని పుస్తకం మట్టిని తాకెట్టు పెట్టి మరీ తాగి అప్పులపాలైన కుటుంబాలు ఓ పైపు సోకిస్తున్నాయి కానీ మరోవైపు మద్యం వ్యాపారులు అక్రమ ఆర్జన కోసం పేద మధ్య తరగతి వారి జీవితాలలో చెలగాటం ఆడుతున్నారన్నది మాత్రం నిజం.

నేరాల నియంత్రణలో మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్!



నవతెలంగాణ-వరంగల్

మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో అనేక ప్రాంతాలు సమస్యాత్మకమైనవిగా ఉన్నప్పటికీ ప్రస్తుతం పోలీస్ అధికారుల ప్రత్యేక దష్టి,విధి నిర్వనతో చాలా వరకు నేరాలను కట్టడి చేయడం, స్టేషన్ పరిసర ప్రాంతాల్లో నిరంతరం ఏదో ఒకటి చిన్న నుండి పెద్దస్థాయి వరకు నేరాలు జరుగుతుండడం వల్ల పోలీస్ అధికారులకు తీవ్రమైన పని ఒత్తిడి ఉన్నప్పటికీ సమస్య పరిష్కారం కోసం నిరంతరం జాప్యం లేకుండా నేరపరిశోధనలో పురోగతి సాధించడం కొంత ఆశాజనకం అయినప్పటికీ కొన్ని సందర్భాల్లో బడా రాజకీయ నాయకుల కనుసల్లో ఉన్న కొంత మంది చోట, మోటలీడర్లు సైతం పోలీస్ స్టేషన్లోకి వెళ్లి తమ నాయకుడి పలుకు బడి ఉపయోగించి పోలీస్ అధికారులను ప్రసన్నం చేసుకుంటున్నారని తద్వారా పరిష్కరించే దిశలో కొన్నివర్గాల వారికి సమన్యాయం జరుతున్నదా? లేదోనని పలువరు గుసగుస లాడుకుంటున్నారు.కొన్ని విషయాల్లో పోలీస్ అధికారుల పై తీవ్ర ప్రభావాన్ని తలనొప్పి కలిగేటట్లు చేస్తూన్నాయన్న వాదనలు లేక పోలేదు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా పలు వెనుక బడిన ప్రాంతాల వారు ఉండడం వల్ల చిన్న చిన్న సమస్యలు తలెత్తితే, పెద్దదిగా చూస్తూ ఏకంగా పోలీస్ స్టేషన్ ను సంప్రదించడం వల్ల కేసులసంఖ్య పెరుగు తున్నదని సమాచారం.గతంలో చూసినట్లయితే అయా సామాజిక వర్గాల్లో సమస్యలు తలెతితే వర్గానికి చెందిన పెద్ద మనుషుల దగ్గర వెళ్లి తమ సమస్యలు పరిష్కరించుకునే రీతి వుండేది. కానీ అలాంటి పరిస్థితి ప్రస్తుతం కనబడటం లేదని ప్రతి చిన్న విషయాన్ని కూడా పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరిగడం సర్వసాధారణం అయిపోయిందని పలువురు చర్చించుకుంటున్నారు.దీంతో పోలీస్ స్టేషన్ లోని అధికారుల కు పని తీవ్రత ఎక్కువ అయిపోయిప్రాముఖ్యత కలిగిన కేసుల విషయంలో కొంత జాప్యం జరుగతోందేమో అని అనుకనే వారు లేక పోలేదు.ఏదైనప్పటికీ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చట్టపరమైన సమస్యలు తలెత్తి నపుడు సంబంధిత సిబ్బంది వెంటనే స్పందిస్తూ సమయానుకూలంగా వీధి నిర్వహణలో నేరాలను అదుపు చేయడానికి ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో స్టేషన్ పరిధిలో దొంగ తనలు,అసాంఘిక కార్యకలాపాలు,దోపిడి దౌర్జన్యాలు, భూకబ్జా దారులు ఆగడాలు, రౌడీ షీటర్ ల పర్యవేక్షణ తదితర విషయాలపై కట్టినంగా వ్యవరిస్తుశాంతి భద్రతలను నెల కొల్పే విధంగా సిబ్బంది ప్రత్యేకచర్యలు తీసుకోవాలని అకాంక్షించే వారు లేక పోలేదు.

సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా పెంచాలి



మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పలు ప్రాంతాల్లో ఎక్కువగా అభివద్ధి జరుగుతుంది దానితోపాటు జనం విస్తరిస్తుంది. ఎక్కువగా ఈ ప్రాంతానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి సంఖ్య ఎక్కువ అవడంతోపాటు సామాన్య మధ్య తరగతి కుటుంబాలు కూడా ఎక్కువగానే ఉంటారూ. ఈ ప్రాంతము సమస్యాత్మకమైనది. అందువల్ల వాటిపైన తరచుగా పెట్రోలింగ్ చేస్తూ నిఘా పెంచాలి.

కాంట్రాక్ట్ అధ్యాపకులందరినీ రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి అని కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం మరియు జేఏసీ ఆధ్వర్యంలో ఈరోజు కాకతీయ యూనివర్సిటి సెకండ్ గేట్ వద్ద విపరీతమైన ఎండని లెక్కచేయకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన మాట ప్రకారం జేఎల్ డిఎల్ ,పాలిటెక్నిక్ లెక్చరర్ లను రెగ్యులరైజ్ చేసిన విధంగానే యూనివర్సిటీలలో పనిచేసే కాంట్రాక్ట్ అధ్యాపకులను కూడా రెగ్యులర్ చేయాలని ఎన్నో ఏళ్లుగా చాలా తక్కువ వేతనంతో పనిచేస్తూ తెలంగాణ వస్తే మా జీవితాలు బాగుపడతాయనే ఉద్దేశంతో ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధించుకున్న తర్వాత మా ఉద్యోగాలు రెగ్యులరైజ్ అవుతామని ఆశించాము కానీ రెగ్యులరైజ్ ఇంకా కాలేదురాష్ట్రవ్యాప్తంగా

యూనివర్సిటీ గేట్ ముందు కాంట్రాక్ట్ అధ్యాపకుల ధర్నా

యూనివర్సిటీలలో గతవారంరోజులుగా వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘంజేఏసీ చైర్మన్ డాక్టర్ పి.కరుణాకర్‌రావు, కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోధ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1335 మంది కాంట్రాక్ట్ అధ్యాప కులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015 వ సంవత్సరంలో యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ కు సంబంధించిన పూర్తి వివరాలను సర్కుల రూపంలో తీసుకోవటం అనేది జరిగింది కానీ ఈ రోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవటం బాధాకరమని ఆయనే ఆవేద వ్యక్తంచేశారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులనులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. జేఏసీ ప్రతినిధి మాట్లాడుతూ తెలంగాణలోని 12 యూనివర్సిటీలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేసే ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి వారి జీవితాలకు ఒకవెలుగునిచ్చే విధంగా ముఖ్యమంత్రి చూడాలని డిఎల్ నిబంధనలు యూనివర్సిటీలకు కూడా అవే వర్తిస్తాయని తెలిపారు, అదేవిధంగా కార్యక్ర మంలో డాక్టర్ బిక్షపతి డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ ఓ.రవీందర్,డాక్టర్ మామిడి లింగయ్య డాక్టర్ మధుకర్ రావు, ఆరూరి సూర్యం, డాక్టర్ సాదు రాజేష్ , డాక్టర్ బి.సతీష్, డాక్టర్ సాంబశివరావు,డాక్టర్ రమేష్, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఎ.సునిత, డాక్టర్ రమాదేవి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సుజాత, డాక్టర్ సంగీత్ కుమార్, డాక్టర్ సత్యజాల, డాక్టర్ జె చందులాల్, శశిధర్, సంతోష్, ప్రసన్న ,కల్పన, డాక్టర్ సునిత, స్వప్న పాల్గొన్నారు.

పింగిళి కళాశాలలో నాణ్యమైన విద్య

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

పింగిళి కళాశాల గోడ పత్రికను ఆవిష్కరణ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పింగిళి కళాశాలలో కార్పొరేట్‌కు ధీటుగా విద్యనందిస్తూ ఆదర్శంగా నిలుస్తుందని నాణ్యమైన విద్యను ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. వడ్డపల్లిలోని పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరం అడ్మిషన్ల కళాశాల గోడ పత్రికను గురువారం దాస్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలకు విద్యార్థులు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ప్రభుత్వ కళాశాలలోనే చేరాలని కోరారు. ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పింగిలి ప్రభుత్వ కళాశాలలను కార్పొరేట్ కళాశాలగా తీర్చిదిద్ది, నిపుణులైన అధ్యాపకులచే బోధించడం జరుగుతుందన్నారు. పింగిలి కళాశాలలోనే కాకుండా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని, ఇంకా అవసరమైన వసతులను కల్పిస్తామని తెలుపుతూ, డిగ్రీ, పీజీ చదివే విద్యార్థులు ప్రభుత్వ పింగిలి కళాశాలకు దోస్తు అడ్మిషన్లలో నచ్చిన కోర్సులో మొదటి ప్రాధాన్యతనిచ్చి పింగిలి కళాశాలలోనే, చేరాలని ఆయన అన్నారు. పింగళి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బత్తిని చంద్రమౌళి మాట్లాడుతూ పింగిలి కళాశాలలో సాంప్రదాయకమైన డిగ్రీ కోర్సులతోపాటు, ఉపాధి కల్పన కోర్సులను కూడా అందిస్తున్నామని, కార్పొరేట్ కు దీటుగా విద్య బోధన, పరిశోధన, సామాజికసేవా, కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్సిసి , ఎన్ఎస్ఎస్, క్రీడలు, వివిధ పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరం డిగ్రీలో, పీజీలో చేరే విద్యార్థులు పింగిలి కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పింగిలి కళాశాలలో చేరాలని కళాశాలలో ఉన్న హాస్టల్ ఫెసిలిటీని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుహాసిని, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పార్వతి, అడిషనల్ కంట్రోలర్ కంట్రోల్లోర్స్ డాక్టర్ రేణుక, శిరీషకళాశాల లైబ్రరీ ఇంచార్జ్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఖబడ్దార్ రేవంత్ రెడ్డి... నోరు, మాట జాగ్రత్త



నవతెలంగాణ-హన్మకొండ

ఖబడ్దార్ రేవంత్ రెడ్డి, నోరు, మాట జాగ్రత్త అని, అందరినీ గౌరవించే వారు యాదవులని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా గిరబోయిన రాజయ్య యాదవ్ అన్నారు. యాదవుల జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తు కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ నివాసంలో గురువారం రోజున విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పెండ పిసకడం అంటూ మా జాతిని అవమానిస్తున్నావని, పెండ పిసకడం అనడం మా కులవృత్తిని అవమానించడమేనన్నారు. మా మంత్రిని, మా జాతిని కించపరిచేలా మాట్లాడిన రేవంత్‌రెడ్డి ఖబడ్దార్ రేవంత్‌రెడ్డి అని హెచ్చరించారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఆశలపల్లి సర్పంచ్ కిశోర్ యాదవ్, జనగాం జిల్లాఅధ్యక్షులు సిద్ధిరాజ్‌యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లావుల కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో ఆర్బిట్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎల్లాపూర్ ఆర్బిట్ ఈటెక్నో స్కూల్ విద్యార్థులు పదవ తరగతి తరగతి ఫలితాలలో అత్యంత ప్రతిభకనబర్చి అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభలో ఆయన మాట్లాడారు. పదవ తరగతి ఫలితాలలో 73 మంది విద్యార్థులకు 32 మంది విద్యార్థులు 9 జీపీఏ పైగా ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వీరిలో ఇద్దరు 10 జీపీఏ, ఏడుగురు 9.8 జీపీఏన ముగ్గురు 9.7 జీపీఏ, ఐదుగురు 9.5 జీపీఏ, ఆరుగురు 9.3 జీపీఏ, ఐదుగురు 9.2 జీపీఏ, నలుగురు 9 జీపీఏ సాధించినట్లు తెలిపారు. 32 మంది విద్యార్థులు తెలుగులో 10 జీపీఏ సాధించగా హిందీలో 19 మంది, ఇంగ్లీష్‌లో 12 మంది, గణితంలో 18 మంది, సైన్స్‌లో 18 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించినట్లు భగవాన్‌రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాలలో 10 జీపీఏ, 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి, డైరెక్టర్ చిట్టిరెడ్డి హారికరెడ్డి అభినందించి సన్మానించారు. ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను కరస్పాండెంట్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సారంగపాణి, వాసుదేవరెడ్డి, అశోక్‌రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో సుజాత విద్యానికేతన్ విజయభేరి

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆకుతోట శాంతారాంకర్ణ తెలిపారు. పాఠశాలకు చెందిన పావుశెట్టి హాషిక 9.7 జీపీఏ, ఎస్.రామక్రిష్ణ 9.2 జీపీఏ సాధించినట్లు తెలిపారు.

పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పెద్దవంగర



పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కిష్టుతండాకు చెందిన జాటోత్‌భద్రు(58) తన భార్య జ్యోతితో కలిసి తమకున్న కొద్దిపాటి పొలంతో పాటుగా, 4ఎకరాల భూమిని కౌలుకుతీసుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సాగు కోసం చేసిన అప్పులు, ఆడపిల్లల పెళ్లికోసం తెచ్చిన అప్పులు భారమైంది. దీంతో పా టు, ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి పంట నష్టం సంభవించడం, చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో మనస్థాపానికి గురై ఈనెల 6న పురుగుల మందుతాగాడు. ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నుండి గురువారం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మతి చెందాడు. మతుడికి ముగ్గురు కూతుళ్ల, కుమారుడు ఉన్నారు. కుమారుడు గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



సంక్షిప్త వార్తలు............

బొడ్రాయి కార్యక్రమం

నవతెలంగాణ-మంగపేట:

మండలంలోని రమణక్కపేట గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి గ్రామదేవతల ప్రతిష్టాపన కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం గ్రామంలో బొడ్రాయికి, ముత్యాలమ్మ, నర్సింహాస్వామి, ధ్వజస్థంభం ప్రతిష్ఠ, కార్యక్రమాలు నిర్వహించగా నాగ రమేష్ గ్రామ దేవతలకు కొబ్బరి కాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామదేవతల ప్రతిష్టతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో సుబిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఉపాసకులు, సిద్ధాంతి సంజీవ కుమారస్వామి, రమణక్కపేట మాజీ సర్పంచ్ కొమరం మోహన్ రావు, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గుమ్మల వీరస్వామి, నాయకులు ఇందారపు మహేష్, మణగూర్ ఎస్ఐ బట్ట పురుషోత్తం, బట్ట యుగేందర్, ఇందారపు రమేష్, మునిగెల మహేష్, బాడిశ ఆదినారాయణ, నవీన్, బోడ ప్రవీణ్, పాల్గొన్నారు.

సిబ్బంది, తల్లిదండ్రులకు ఎంపీడీవో అభినందన

నవతెలంగాణ -మహాముత్తారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో 2022-23 విద్యా సంవత్సరం లో పదవ తరగతి ఫలితాలలో మండల టాపర్లు గా నిలిచి గ్రేడ్ పాయింట్ ఆవరేజ్ 9.3 సాధించిన జి సమీరా , ఎం శరణ్య వి స్పందన మోడల్ పాఠశాల దొబ్బలపాడు విద్యార్థులకు ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు ఎంపిఓ ఎం శ్రీనివాస్‌రావు అభినందనలు తెలిపి సన్మానించారు. ఉజ్వల భవిష్త్తు అనేది విద్యార్థి దశనుండి కష్టపడి చదివి ఉన్నత శిఖరాన్ని చేరుకోవాలన్నారు. అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ రాజు, పిఇ డిభానుప్రకాష్ ఉపాధ్యాయులు, తల్లి తండ్రులకు అభినందనలు తెలిపారు.

క్రీడా పోటీలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఈనెల 15,16,17 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన సీఎం కప్-2023 క్రీడా పోటీలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో క్రీడా ప్రాంగణాన్ని మండలస్థాయి కమిటీ చైర్మన్ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి , కన్వీనర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి, కమిటీ మెంబర్లు తహసిల్దార్ అంజయ్య , మండల విద్యాధికారి , మండల వైద్యాధికారి , స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ మండల ఫిజికల్ డైరక్టర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ,లింగాల ఘనపురం లోని క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. మండల స్తాయిలో 15 సంవత్సరముల నుండి 36 సంవత్సరాల మధ్య ఉన్న యువతకు క్రీడలు నిర్వహించబడతాయని అన్నారు. పరుగు పందెం (100 మీటర్లు,400 మీటర్లు,) కబడ్డీ, వాలీబాల్ ఖో ఖో నిర్వహించుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. పాల్గొనే వారు పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు.

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా ఆశీర్వాదం

నవతెలంగాణ - ములుగు

నూతన వధూవరులను ఆశీర్వదించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ గురువారం ఆశీర్వదించారు. గంద్రత్ చైతన్య భారతిజయాకర్ దంపతుల కూతురు చందన - హరీష్‌ల వివాహం డిఎల్ఆర్ గార్డెన్‌లో జరగింది. వివాహానికి సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

మండలస్థాయి విజేతలు వీరే

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలో ప్రైవేటు పాఠశాల విద్యార్థులు మండల టాపర్లగా నిలిచారు. మండలంలోని బిషప్‌తో ముబారక్ స్కూల్, వాణి ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉంచాలని ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ తెలిపారు. మండల కేంద్రంలో విషపుమబాలా స్కూల్ ప్రిన్సిపాల్ టీ జోసెఫ్ మండల టాపర్గా నిలిచిన తేజస్వినిని 9.8గా నిలిచిన విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

జెడ్పీ చైర్మన్, రాష్ట్ర యువజన నాయకుడి పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం బెగులూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల నారాయణ ఇటీవల మరణించగ వారి దశదిన కర్మ కార్యక్రమంలో గురువారం బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంఛార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, రాష్ట్ర యువనాయకులు జక్కు రాకేష్‌తో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. పేద్దంపెట గ్రామానికి చెందిన సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించారు. మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, సహకార బ్యాంకు చైర్మన్ సల్ల తిరుపతిరెడ్డి, సర్పంచ్ శ్రీపతి బాపు, కాటరం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్, ఎంపీటీసీ చల్ల పద్మ ఓదెలుయాదవ్ మండల రైతు బంధు అధ్యక్షులుబండం లక్ష్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ఎండీ ఆలిం ఖాన్ పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం బెగులూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల నారాయణ ఇటీవల మరణించగ వారి దశదిన కర్మ కార్యక్రమంలో గురువారం పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, రాష్ట్ర యువనాయకులు జక్కు రాకేష్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. సహకార బ్యాంకు చైర్మన్ తిరుపతిరెడ్డి రైతుబంధు అధ్యక్షులు లక్ష్మారెడ్డి, బెగళూరు ఎంపిటిసి చల్లపద్మ ఓదెల యాదవ్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు

వధూవరులకు శ్రీనుబాబు ఆశీర్వాదం

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని అన్నారం గ్రామంలో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ గురువారం జరిగింది. శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ ఆశీర్వదించిన దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. రమాదేవి చంద్రశేఖర్ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, కాటారం మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డిఅన్నారం గ్రామ నాయకులు ఉన్నారు.

వధూవరులకు చల్లా ఆశీర్వాదం

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూర్ నగర్ ఏఎస్సార్ గార్డెన్స్ లో జంగేడు పీఏసీఎస్ చైర్మన్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మేకల సంపత్ కుమార్ యాదవ్-లక్ష్మి కుమారుడు రంజిత్ కుమార్-సుచిత్ర వివాహం గురువారం జరిగింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. మాజీ జెడ్పిటిసి దుర్గ మల్లయ్యనాయకులు కార్యకర్తలు ఉన్నారు.

బీజేపీ ఎంపీ శరణ్‌సింగ్‌ను అరెస్ట్ చేయాలి

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ

నవతెలంగాణ-భూపాలపల్లి

బీజేపీ ఎంపీ భూషణ్ శరన్ సింగును వెంటనే అరెస్టు చేయాలని ఎన్ఎఫ్ ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొరివి సుగుణ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ హనుమాన్ టెంపుల్ వద్ద ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. కోరిమి సుగుణ హాజరై మాట్లాడుతూ మహిళా రేజర్లపై లైంగిక వేధింపులు గురిచేసిన బిజెపి ఎంపీ బ్రీజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను అరెస్టు చేయాలని అన్నారు. ఎంపీ పదివి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇరవై రోజుల నుండి ఢిల్లీలో ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న క్రీడాకారుల పట్ల పోలీసులతో దాడి చేపించడం సరైన పద్ధతి కాదన్నారు.ఎంపీ భూషణ్ పై చర్యలు తీసుకోమని కోర్టు చెప్పినా నేటికీ చర్యలు తీసుకోలేదన్నారు. చర్యలు తీసుకునేంతవరకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత మహిళా సమాఖ్య నాయకురాలు మోటపలుకుల సుజాత, పొన్నగంటి లావణ్య, పుప్పాల వనిత,



పెద్దమాముల సంధ్య, చింతల. సుజాత,సాద మహేశ్వరి, నాగచందన, పోతుగంటి స్వప్న, గొట్టే సుమలత, ఆకునూరి మమత, పల్లెర్ల. రజిత, సంధ్య రాణి,గడ్డం.స్వరూప, లక్ష్మి, చోటు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పుస్తకాలు పంపిణీ చేయాలి : ధర్మ సమాజ్ పార్టీ

నవతెలంగాణ మల్హర్‌రావు



ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తాడిచర్లలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం డిఎస్పీ ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రచార కమిటీ ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగం'ధర్మ గ్రంధాన్ని ప్రతి పౌరునికి ఉచితంగా కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు పంపిణి చేయాలని డిమాండ్ చేస్తూ మండల తహశీల్దార్ కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు 'భారత రాజ్యాంగం' ధర్మ గ్రంధం ద్వార దేశంలోని 90% బిసి,ఎస్సి,ఎస్టీ లకు భారత రాజ్యాంగ విలువల్ని అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో భారత రాజ్యాంగ పుస్తకాలను ప్రతి ఇంటింటికి, ప్రతి పౌరుడికి,ఉచితంగా పంపిణీ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కలెక్టర్లకు 02/05/2033 న విజ్ఞాపన పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు స్పందించని యెడల ధర్నాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకులు మంగళపల్లి రాజ్ కుమార్ మహారాజ్, మండల ప్రచార కమిటీ నాయకులు పొట్ట వెంకటేష్ మహారాజ్, పింగలి వంశీ మహారాజ్,పేట మహేష్ మహారాజ్ ,మంతెన సంపత్ మహారాజ్,మంచినీళ్ళ శ్రీధర్ మహారాజ్, నౌళ్ల అశోక్ మహారాజ్, మహముత్తారం మండల ప్రచార కార్యదర్శి చెన్నూరి నరసింహ మహరాజ్ పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్‌తో అన్ని వర్గాలకు న్యాయం : కాంగ్రెస్

నవతెలంగాణ-మల్హర్‌రావు



జాతీయ కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీ ఇటీవల యువ సంఘర్షణ సభలో యూత్ డిక్లరేషన్ లో ప్రకటించిన అంశాలు అన్ని వర్గాలకు న్యాయం చేసేవిధంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు. గురువారం రుద్రారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వైస్ ఎంపిపి బడితెల స్వరూప రాజయ్యతో కలిసి మాట్లాడారు. తెలం గాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం, నెలకు రూ.25వేలు ఇస్తూ అమరవీరుల గౌరవ పింఛన్, ఉద్యమంలో పాల్గొన్న యువతపై కేసులు ఎత్తివేసి జూన్ 2న వారిని తెలంగాణ ఉద్యమ కారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు అందజేత, మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మొదటి సంవత్సరంలో ఎస్సి,ఎస్టీ,బిసి, మైనార్టీ బ్యాంక్ లాగ్ పోస్టుల భర్తీ, ప్రతి ఏడాది జూన్ 2నాటికి అన్నిశాఖల్లో ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి సెప్టెంబర్ 17లోపు నియామకాలు పూర్తి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతి నెల రూ.4వేలు నిరుద్యోగ భృతి చెల్లింపు, ప్రత్యేక చట్టంతో టిఎస్ పిఎస్సి ప్రక్షాళన చేసి యుపి ఎస్సి తరహాలో పునరుద్ధరణ. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగ రహిత రాష్టంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు సెంట్రలైజ్డ్ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ను ఏర్పాటు చేసి, ఏడు జోన్లలో ఎంప్లాయ్ మెంట్ ఎక్చేంజ్ లను ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లను నెలకొల్పడం, ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రయివేటు కంపెనీలలో తెలంగాణ యువతకు 75శాతం రిజర్వేషన్లు కల్పన, విద్య,ఉ పాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు యూత్ కమిషన్ ఏర్పాటు చేసి రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణ సదుపాయ కల్పన, ప్రత్యేక గల్ఫ్ విభాగం ఏర్పాటుతో గల్ఫ్ ఏజంట్ల నియంత్రణ మరియు గల్ఫ్ దేశాల్లో మెరుగైన ఉపాది కల్పనతో పాటు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సి,ఎస్టీ,బిసి, మైనార్టీ ఇడబ్ల్యుఎస్ వర్గాల విద్యార్థులందరికి ఫీజు రీయింబర్స్ మెంట్‌తోపాటు పాత బలాయిలు పూర్తిగా చెల్లింపు. పాలమూరు,తెలంగాణ, మహత్మాగాంధీ, శాతవాహన యూనివర్సిటీలను ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీలుగా మార్చడంతోపాటు ఆదిలాబాద్,ఖమ్మం, మెదక్ లలో నూతన ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీల ఏర్పాటు. బాసరలోని రాజీవ్ గాంధీ ట్రిబుల్ ఐటి తరహాలో నాలుగు నూతన ట్రిబుల్ ఐటిలను ఏర్పాటు చేసి గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం. అమెరికాలోని ఐఎంజి అకాడమీ తరహాలో అన్ని వసతులతో కూడిన ప్రపంచస్థాయి క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం. పోలీస్ మరియు ఆర్టీసీ ఉద్యోగుల పిల్లల కోసం వరంగల్, హైదరాబాద్ లలో రెండు విద్యాలయాలను ఏర్పాటు చేసి 6వ తరగతి నుంచి పట్ట భద్రులైయ్యే వరకు నాణ్యమైన విద్యను అందించడం. 18 సంవత్సరాలు పైబడి చదువుకొనే ప్రతి యువతికి ఎలక్ట్రానిక్ స్కూటర్లు అందజేత తదితరవి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు బోగే మల్లయ్య పాల్గొన్నారు.

రూ. 50లక్షల చొప్పున పరిహారం చెల్లించాలి : బీఎస్పీ

నవతెలంగాణ- ములుగు



నిన్న రాత్రి పసర గ్రామ సమీపంలో రోడ్డుప్రమాద దుర్ఘటన లో ఏటూరు నాగారం ఐటిడిఏ లో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్న అలీం మరణించారు. వారి కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించి , కుటుంబము లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అదే విధంగా తీవ్రంగా గాయ పడిన శ్రీనివాస్‌కు 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగిరపు నరేష్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు అన్నం మోహన్ కుమార్ లు డిమాండ్ చేశారు.గురువారం ములుగు లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఐటిడిఏ లో గత 20 ఎండ్లు గా పని చేస్తున్న అలీం గారు ప్రమాదం మరణించడం, శ్రీనివాస్ తీవ్ర గాయాల పాలు కావడం అందరినీ ఆవేదన గురి చేసింది అని అన్నారు.వీరికి వెంటనే ఐటిడిఏ పీఓ తక్షణ సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో కూడా ఎస్ఐ, డ్రైవర్లు మతి చెందిన సంఘటన మరుకవక ముందే, ఇలా జరుగడం దారుణం అన్నారు.ఏ వాహనం లో అయితే వారు ప్రయాణించారో, ఆ వాహనం కాలం చెల్లిన వాహనం అని తెలిసింది అన్నారు. వెంటనే ఇన్సూరెన్స్ తో పాటు, చనిపోయిన అలీమ్ కుటుంబం కు రూ.50 లక్షల పరిహారం చెల్లించాలి, గాయపడిన శ్రీను కుటుంబానికి రూ. 25 లక్షలు చెల్లించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వీరి కుటుంబాలకు బీఎస్పీ ములుగు జిల్లా కమిటీ అండగా వుంటుందని, న్యాయం జరిగే వరకు పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకులు జన్ను శ్రీకాంత్, స్టాలిన్ లు కూడా పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ, కంఠమహేశ్వరుల ప్రతిష్టాపన

మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీ, ఎంపీలకు ప్రత్యేక ఆహ్వానం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం గ్రామంలో ఈనెల 12 శుక్రవారం నుండి శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ కంఠ మహేశ్వర స్వామిల, విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం వైభవపేతంగా ప్రారంభం కానుంది.గీత కార్మిక సంఘం అధ్యక్షులు పబ్బ సదయ్య గౌడ్, కమిటి సభ్యులు దేవాలయ కమిటి చైర్మన్ మారగాని శ్రీనివాస్ గౌడ్ లతో పాటు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ నెల 12 శుక్రవారం నుండి 17 బుధవారం వరకు ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.12 శుక్రవారం ఉ.గణపతి పూజ, స్వస్తి పుణ్యాహ వాచనం గ్రామ దేవతల పూజ మైలారం గ్రామం నుండి ఉరేగింపుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహం దేవాలయం రంగనానికి తీసుకెళ్లే కార్యక్రమం 13 న శనివారం హెూమం 14 న ఆదివారం శతిబిష నక్షత్రయుక్త మిథున లగ్న సుముహూర్తమున శ్రీ రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన దేవాలయ నిర్మాణమునకు సహకరించిన ధర్మకర్తలకు సంఘం నిర్వాహకుల ఆధ్వర్యంలో సన్మానించనున్నారు.15న సోమవారం అమ్మవారికి జాలభిషేకం సురమాంబదేవి నాటక ప్రదర్శన16న మంగళవారం డప్పు చప్పుల్లతో బోనాలు సమర్పణ17 బుధవారం ఉదయం బలిప్రధాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేయడంతో పాటు ఉమ్మడి జిల్లాకు సంబంధించిన మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి గౌడ సంఘ నేతలను కూడా ఉత్సవ కమిటీ ఆహ్వానించింది. ప్రతిష్టాపన మహెూత్సవానికి మారగాని సదానందం గౌడ్ బైరగాని కుమారస్వామి గౌడ్ మారగాని చందు గౌడ్ మార్క గోపాల్ గౌడ్, ఎనిగండ్ల వెంకన్న గౌడ్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

ప్రచారమే తప్ప ప్రారంభం కాని పోడుభూముల పట్టాలు

సిపిఐ ములుగు జిల్లా సమితి

నవతెలంగాణ - ములుగు

ప్రచారమే తప్ప పోడుగుల పట్టాలు ప్రారంభం కాలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్ లు తెలిపారు. ఏటూరునాగారం మండలంలోని కొమురంభీం నగర్ (జీడివాగు) ఆదివాసులతో కురుసం లింగయ్య అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ 2005, అటవీ హక్కుల చట్టం రాకముందు నుండే ఈ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేసుకుంటూ అనేక పర్యాయాలు అటవీ శాఖ అధికారుల దష్టికి తీసుకెళ్లారు, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ధ్రుష్టికి తీసుకు వచ్చారని, అరెస్టులు కూడా జరిగి జైలుకు కూడా వెళ్లారని,ఆసందర్భంలో జరిగిన సర్వేలలో సాగులో ఉన్న భూమిని తగ్గించి, కావాలని రిజెక్ట్ చేసి ఇబ్బందులకు గురి చేశారన్నారు. అయినా ఆదివాసీ గిరిజనులు అక్కడే ఉంటూ పోడుభూముల లో సాగులోనే ఉంటున్నారన్నారని, అయినా ఇవ్వాల, రేపు అంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచారమే తప్ప ప్రారంభం కాని పోడుభూముల పట్టాలు అందుకే ప్రభుత్వం ఏమాత్రం భేషజాలకు పోకుండా శాటిలైట్ సర్వే కాకుండా సాగులో ఉన్న ప్రతీ ఇంచు భుమికి కూడా పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఏటూరునాగారం మండల కార్యదర్శి నాసర్, గిరిజన సంఘం నాయకులు, పోదెం ఉంగయ్య,ఇరుప క్రిష్ణ, పోదెం రాంబాబు, కురుసం లింగయ్య,ఇరుప పుల్లమ్మ,మడకం పాపారావు,ఇరుప రమేష్,ఇరుప లక్ష్మి, కురుసం సుశీల,ముడెం రాజు,పధం లక్ష్మయ్య, ఇరుప క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు ఎమ్మెల్యే సీతక్క ఆశీర్వాదం

నవతెలంగాణ - ములుగు

ములుగు పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంద్రత్ విజయాకర్ కుమార్తె వివాహానికి,బండారు పల్లి గ్రామానికి చెందిన కొడిమాల రజిత రవి ల కూతురు వివాహానికి, ఇంచేర్ల గ్రామానికి చెందినదర్గుల రవి కూతురు వివాహానికి,జంగాల పల్లి గ్రామానికి చెందిన బండ ఓదెలు కుమారుడి వివాహానికి గోవిందా రావు పేట మండలం పసర గ్రామములో సీపీఎం నాయకులు తుమ్మ వెంకట్ రెడ్డి తమ్ముడి కూతురి వివాహానికి గురువారంహాజరై నూతన వదు వరులను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, నల్లెలభరత్ కుమార్,సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి,వైస్ చైర్మన్ మద్రి రాజు,జిల్లా అధికార ప్రతినిధి మూసిన పెల్లి కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీతో సంబంధం లేదని చెప్పడం హాస్యస్పదం

లక్నవరం మత్స్య సహకార సంఘం చైర్మన్ పులిగుజ్జ వెంకన్న

నవతెలంగాణ- ములుగు

సీపీఎం పార్టీ తో నాకు సంబంధం లేదని గోవిందరావుపేట సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు తీగల ఆదిరెడ్డి అనడం హాస్యస్పదంగా ఉందని లక్నవరం మత్స్య సహకార సంఘం చైర్మన్ పులిగుజ్జ వెంకన్నకు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసలు విషయం తెలుసు కోకుండా మాటలాడటం సరి కాదని అన్నారు. 20 సంవత్స రాలుగ పార్టీ కి ఏనా లేని సేవలు చేసిన నన్ను ఆరోగ్యం బాగా లేనప్పుడు పట్టించు కోకుండ సానుభూతి మాటలు మాట్లాడుతున్నది మీరు కదాఅన్నారు. నేను రెండు సంవత్సరాలు గా పార్టీ కార్యక్రమంలో పాల్గొన లేదని అంతే కాకుండా గత 6 నెలల క్రితం రాష్ట్ర పార్టీ నాయకుడు సుడి కృష్ణారెడ్డి, సీనియర్ పార్టీ నాయకుడు అంబాల పోషాలు నన్ను ఆఫీస్‌కి పిలిచి మాట్లాడినపుడు తాను పార్టీ లో కొన సాగలేనని చెప్పడం జరిగిందన్నారు. అప్పుడు ఇవ్వలేని స్టేట్ మెంట్ ఇప్పుడు ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. పస్రా గ్రామ ప్రజల కు ఎవరు ఏంటో అనే విషయం తెలుసు అని అన్నారు.పార్టీ పేరుతో అక్రమాలకు పల్పడిననని ఎందుకు మందలించామని అన్నారు.పద్ధతి మార్చుకోమన అన్నారు, ఏ తప్పు చేస్తే నన్ను అలా అన్నారని ప్రశ్నించారు. అసలు మండల కమిటీకి నన్ను నిలదీసే హక్కు ఎక్కడిది? నన్ను నా పేరు ను తీసే అధికారం మీకు ఎక్కడిది ?పార్టీ లో ఉండక పోతే ఎవ్వరితో మాట్లాడొద్దు అనేది విడ్డూరంగా ఉన్నదన్నారు. గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు సమక్షంలో వెంకన్న సంగతి ఏంటి అని అడిగినప్పుడు తీగల ఆదిరెడ్డి ,పోధిల్ల చిట్టిబాబు ఆయన విషయం జిల్లా కమిటీ చూసుకుంటాదని మీకు సంబంధం లేదని అన్నారన్నారు. ఇప్పుడు కావాలని కుట్ర పూరితంగా నా మీద ఇలాంటి అభాండాలు వేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ,క్రమ శిక్షణను ఏనాడూ ఉల్లంఘించి లేదని అలా చేస్తే ఎందుకు నన్ను సస్పెండ్ చేయలేదని అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు.

నూతన కాంప్లెక్స్ భవనానికి భూమి పూజ

నవతెలంగాణ - ములుగు

నూతన హంగులతో ఆధునిక సమాజానికి తగువిధంగా ప్రజల యొక్క అవసరాలను బట్టి ప్రభుత్వం నూతన పోలీస్ స్టేషన్స్ నిర్మించడం జరుగుతుందని, అందులో భాగంగానే ములుగు నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం తుది దశకు చేరుకున్నందున జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారుల ఆలోచనలతో ప్రస్తుతం పోలీస్ స్టేషన్ ఉన్న స్థలంలో 8 షెటర్స్ తో కాంప్లెక్స్ నిర్మాణానికి గురువారం స్థానిక సీఐ మేకల రంజిత్ కుమార్‌తో కలిసి జిల్లా ఓఎస్డి అశోక్ కుమార్ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ ములుగు మేకల రంజిత్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ బస్టాండ్లో గురువారం ఎస్సై భవాని సేన ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలి పెట్టారు. తునికాకు కాంట్రాక్టర్లు డబ్బులు చేరవేయడంతో పాటు వస్తువులువిలువైన మందు గుండు సామగ్రి తీసుకెళ్తుండగా పట్టుబడ్డవిషయం తెలిసిందే. కాగా మహారాష్ట్ర చతిస్గడ్ రాష్ట్రాలలో పలు సంఘటనలో పాల్పడి తెలంగాణ రాష్ట్రానికి వచ్చి తల దాచుకుంటారని సమాచారం మేరకు తనిఖీలు చేపడుతున్నారు . ఎస్ఐ తో పాటు సివిల్ సిఆర్పిఎఫ్ సిబ్బంది ఉన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే

నవతెలంగాణ-లింగాలఘనపురం

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తోపాటు జరిమానా తప్పదని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ కొడకండ్ల మండలం చెందిన ధరావత్ సురేందర్ లారీ డ్రైవర్ నిన్నటి రోజున మద్యం సేవించి వాహనాన్ని నడుపుతుండగా ఎస్సై బి ప్రవీణ్ కుమార్ కుందారం క్రాస్ రోడ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డాడు. ఆ వ్యక్తిని గురువారం కోర్టులో ప్రవేశపెట్టగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వెంకట రామ్ నరసయ్య రెండు రోజుల జైలు శిక్ష రూ.1600 జరిమానా విధించడం జరిగింది

నిజాయితీని చాటుకున్న కండక్టర్ రవి

నవతెలంగాణ-పాలకుర్తి

బస్సులో ప్రయాణికుడు మరిచిపోయిన పర్సుతోపాటు ఏటీఎం కార్డు, ఎనిమిది వందల యాభై రూపాయలు నగదును ప్రయాణికుడికి గురువారం అందించి నిజాయితీని చాటుకున్నాడు. కండక్టర్ బానోతు రవి నాయక్. వివరాల్లోకి వెళితే బుధవారం రాత్రి జనగాం నుండి పాలకుర్తి వచ్చిన నైట్ హార్ట్ బస్సులో జడల.రమేష్ అనే వ్యక్తి పర్సు పోయినది. పర్సులో రూ. 850 తో పాటు ఏటీఎం కార్డులు, ఆధార్ కార్డు లు పర్సులో ఉన్నాయి. బస్సులో కండక్టర్ రవినాయక్‌కు పర్సు దొరకడంతో ప్రయాణికుల వివరాలు సేకరించి అతనికి ఫోన్ చేసి, పర్సు అందజేసి తన నిజాయితీని చాటుకున్నాడు. బాధ్యతగా ప్రయాణికుడి పర్సు అందించిన కండక్టర్ రవిని పలువురు అభినందించారు.

క్రీడల నిర్వహణ కోసం స్థల పరిశీలన

నవతెలంగాణ - కాటారం

సీఎం కప్ క్రీడల నిర్వహణ కోసం మండలంలోని క్రీడా ప్రాంగణాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు గురువారం పరిశీలించారు. ఈనెల 15 నుండి 17 వరకు నిర్వహించే క్రీడల కోసం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ క్రీడా మైదానాన్ని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య, అధికారులతో కలిసి పరిశీలించారు. ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ఉన్న క్రీడా సామాగ్రిని పరిశీలించి, క్రీడలో పాల్గొనే క్రీడాకారులకు తాగునీటి వసతి, క్రీడా ప్రాంగణంలో నీడ కొరకు టెంట్లు ఏర్పాటు చేసి క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఎంపీపీ సమ్మయ్య అధికారులను కోరారు. ఎంపీపీ వెంట స్థానిక ఎమ్మార్వో జీవాకర్ రెడ్డి, ఎంపీడీవో శంకర నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేందర్ గారు, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, పీఇటిలు ఏ రాధ, ఆర్ రాజేశ్వరిలు ఉన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ - కాటారం

వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి (కె) ఆధ్వర్యంలో కొత్తపల్లి, అంకుశపూర్, ప్రతాపగిరి గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం అధ్యక్షులు చల్ల నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ రబి సీజన్ కోసం సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని అమ్మి తెలంగాణ ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర ను పొందాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ రఘురామ్ నాయక్, వైస్ చైర్మన్ దబ్బేట స్వామి, డైరెక్టర్లు ఐలి రాజబాబు, జక్కుల అజయ్ కుమార్, ఉప సర్పంచ్ శ్యామ్, రైతులు సురేందర్, బ్రహ్మారెడ్డి, వెంకటరెడ్డి, గొడిసెల శ్రీనివాస్, బొక్కల తిరుపతి, రత్నాకర్, సమ్మయ్య, సొసైటీ సీఈఓ ఎడ్ల సతీష్, సిబ్బంది పాల్గొన్నారు



క్షయ వ్యాధి నిర్మూలన కోసం అవగాహన

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోనిఎనక పెళ్లి గ్రామంలో క్షయ వ్యాధి నిర్మూలన కోసం అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు, వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, నిర్మూలన, సీజనల్ వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలు, ముసలి వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. సర్పంచ్ కిష్టయ్య, వార్డుమెంబర్లు అంబటిపల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యులు డా జగదీశ్, పర్యవేక్షకులు యండి మాషుక్ అలీ, ఎఎన్ఎంలు సుజాత,లావణ్య, ఆశా స్వప్న , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సోమన్నను దర్శించుకున్న జడ్జీ


నవతెలంగాణ-పాలకుర్తి



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం కూకట్ పెల్లి (హైద్రాబాద్) కోర్టు జడ్జ్ కె.రంజిత్ రెడ్డి స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెనుకదాసుల.రామచంద్రయ్య శర్మ ఆలయ ఈవో బి.లక్ష్మీ ప్రసన్న, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య అర్చకులు దేవగిరి రామన్న లక్ష్మన్న, డివిఆర్ శర్మ, అనిల్ కుమార్, నాగరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని పెద్దతండా (బి) గ్రామానికి చెందిన జిల్లా రైతుబంధు సమితి డైరెక్టర్ జరుపుల బాలు నాయక్ కు కుడి కాలుకు దెబ్బ తగిలి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రావడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బాలు నాయక్ గురువారం పరామర్శించారు. ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస రావు, పాలకుర్తి సర్పంచ్ విరమనేని యాకాంతరావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి. మదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, బమ్మెర-2 ఎంపీటీసీ చత్రునాయక్ పాల్గొన్నారు.